www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

బుధవారం | 12-6-2024 | Ongole | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Nallagonda | Nizamabad and Bengaluru | ప్రకాశం

అక్కపాలెంవాసికి 10వ ర్యాంకు

పుల్లలచెరువు, జూన్ 11: మూరుమూల ప్రాంతమైన పుల్లలచెరువు మండలంలోని అక్కపాలేనికి చెందిన కొమిరిశెట్టి ప్రభాస్ ఏపీఈఏపీ సెట్‌లో మెరిశారు. రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించారు. ఆయన గుంటూరులోని భాష్యం విద్యా సంస్థలో ఇంటర్ పూర్తి చేశారు. మంగళవారం విడుదలైన ఏపీఈఏపీ సెట్ ఫలితాల్లో 93.91 శాతం మార్కులు సాధించారు. ప్రభాస్ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ ఢిల్లీలోని ఐఐటీలో సీఈసీ గ్రూప్‌లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే తన లక్ష్యమన్నారు. విద్యార్థి తండ్రి పెద్ద పోలయ్య, కుటుంబ సభ్యులు ప్రభాస్‌ను అభినందించారు.


10వ ర్యాంకు సాధించిన ప్రభాస్

నేడు చంద్రన్న పట్టాభిషేకం


ధగధగలాడుతున్న ఒంగోలులోని విద్యుత్ భవన్

ఐదేళ్ల వైసీపీ అవినీతి, అరాచక పాలనకు అంతం పలకడమే కాక కూటమికి రాష్ట్రంలో, జిల్లాలో ప్రజలు భారీ విజయాన్ని ఇచ్చారు. ఊహించిన దాని కన్నా ప్రజాదరణ ఎక్కువ లభించడంతో తబ్బిబ్బవుతున్న టీడీపీ శ్రేణులు అంతే ఉత్సాహాన్ని చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమంపై చూపుతున్నారు. అందులో పాల్గొనేందుకు జిల్లా నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు తరలివెళ్తున్నారు. జిల్లా నుంచి గెలుపొందిన వారు మంగళవారం విజయవాడలో జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశానికి హాజరయ్యారు. ఇక ఇతర ముఖ్యులతోపాటు వేలాదిమంది ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారుగా బుధవారం ఉదయం బయల్దేరుతున్నారు. ఇటు జిల్లాలో ఎటుచూసినా పండుగ వాతావరణం కనిపిస్తోంది.

- ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్తున్న తెలుగు తమ్ముళ్లు
- 1,200 మందికి ప్రత్యేక పాసులు, 32 బస్సులు ఏర్పాటు
- పండుగ వాతావరణంలా కార్యక్రమం
- ఊరూవాడా ప్రత్యక్ష ప్రసారం, వీక్షణకు స్క్రీన్లు ఏర్పాటు
- ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ వెలుగులు
- విశాఖ వైపు వాహనాలు చీరాల మీదుగా మళ్లింపు
- కూటమి సమావేశానికి హాజరైన శాసనసభ్యులు

ఒంగోలు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం పదవీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కృష్ణా జిల్లా కేసరపల్లి అందుకు వేదికవుతోంది. ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానుండగా ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం జరగనుంది. ఈ కార్యక్రమం ప్రభుత్వపరంగా నిర్వహించేది కావడంతో జిల్లా నుంచి కొందరికి ప్రత్యేక పాసులు, బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో నియోజకవర్గానికి 20 వీవీఐపీ, మరో 130 వీఐపీ వెరసి 150 వంతున 1,200 పాసులను కలెక్టరేట్ నుంచి ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల సూచనలకు అనుగుణంగా ఈ కేటాయింపు జరిగింది. అలాగే ఒక్కో నియోజకవర్గానికి 20 కారు పాసులు ఇవ్వడంతోపాటు పాసులు ఉన్న నాయకులు వెళ్లేందుకు వీలుగా ఒక్కో నియోజకవర్గానికి నాలుగు వంతున 32 బస్సులు సమకూర్చుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పాసులు ఉన్న వారిని మాత్రమే అక్కడ సభాప్రాంగణంలోకి అనుమతిస్తారని సమాచారం. అయినప్పటికీ వేలాదిమంది అభిమానులు, ఇతర కార్యకర్తలు తమకు అవకాశం ఉన్నదారిలో వెళ్తున్నారు.


చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఒంగోలులో అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

జిల్లాలో పండుగ వాతావరణం

ఇక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ భావిస్తున్న నేపథ్యంలో సాధారణ ప్రజానీకం కూడా చంద్రబాబు ప్రమాణస్వీకార సభను ప్రత్యక్షంగా చూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం గ్రామ సచివాలయాల వద్ద, మండలకేంద్రాల్లోని తహసీల్దార్ ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాల వద్ద ఇందుకోసం ప్రత్యేకంగా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే ప్రధానమైన జిల్లా, మండల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

చీరాలవైపు వాహనాల మళ్లింపు

మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు, పెద్దఎత్తున వాహనాలు రానుండటంతో పలురూట్లలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. చెన్నై వైపు నుంచి విశాఖ మార్గంలో వెళ్లే వాహనాలను ఒంగోలు నగరపరిధిలోని త్రోవగుంట వద్ద నుంచి చీరాల వైపు మళ్లిస్తున్నారు. అందుకు స్థానిక పోలీసు అధికారులు చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగా ప్రమాణస్వీకారం అనంతరం చంద్రబాబు పెట్టే తొలి సంతకాలపై విభిన్న వర్గాలు ఆసక్తిగా చూస్తున్నాయి. ప్రత్యేకించి మెగా డీఎస్సీపై తొలి సంతకం అని ఆయన ప్రకటించడంతో నిరుద్యోగులు ఆశతో ఉన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు, పింఛన్ మొత్తం రూ.4వేలకు పెంపుపై సంతకాలు చేయనున్నారన్న చర్చ సాగుతోంది.

ఏపీఈఏపీలో సత్తా

- జిల్లా విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు


ఎంపీసీలో 26వ ర్యాంకు సాధించిన తేజస్‌రెడ్డి


బైపీసీ విభాగంలో 38వ ర్యాంకు సాధించిన ప్రదీప్‌చంద్ర

ఒంగోలు(విద్య), జూన్ 11 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీ సెట్ (ఎంసెట్-24) ఫలితాల్లో జిల్లా విద్యార్థులు విజయదుందుభి మోగించారు. రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు నుంచి 200 ర్యాంకు వరకు అత్యధిక మంది సాధించి సత్తాచాటారు. ఇంటర్మీడియెట్ ఎంపీసీ విభాగానికి సంబంధించి ఇంజనీరింగ్ ఫార్మసీ కోర్సుల్లో జిల్లాలోని పుల్లలచెరువు మండలం అక్కపాలెం విద్యార్థి కొమిరిశెట్టి ప్రభాస్ రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. ఒంగోలు భాగ్యనగర్‌కు చెందిన షేక్ సూరజ్ 15వ ర్యాంకు, కనిగిరి కొత్తపేటకు చెందిన వీఎస్ఎస్ఆర్‌కే తేజస్‌రెడ్డి 26వ ర్యాంకు సాధించారు. కొనకనమిట్ల మండలం ఇరసలగుండం విద్యార్థి డి.శ్రీనివాసరెడ్డి 59వ ర్యాంకు, పర్చూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎస్.చంద్రతేజ 64వ ర్యాంకు, దొనకొండకు చెందిన షేక్ సుహానా జాస్మిన్ 132వ ర్యాంకు, చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం ఇలపావులూరుకు చెందిన ఎస్.వెంకట అస్విత 134వ ర్యాంకు, కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన వి.వెంకట ఆకాష్‌రెడ్డి 146వ ర్యాంకు, త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామానికి చెందిన తంగిరాల మధుప్రియ 155వ ర్యాంకు, పొదిలికి చెందిన జీవీఎస్ఎస్ ఆర్య చరణ్ 229వ ర్యాంకులో నిలిచారు.

బైపీసీ విభాగంలో..

బైపీసీ విభాగంలో అగ్రికల్చర్, ఫార్మసీ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కొండపి మండలం పెరిదేపికి చెందిన ముప్పరాజు వెంకటప్రదీప్ చంద్ర 38వ ర్యాంకు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. కంభం మండలం కందులాపురం గ్రామానికి చెందిన కె.ప్రీతి 72వ ర్యాంకు, దర్శి తిమ్మాయపాలెంకు చెందిన పి.లక్ష్మీప్రసన్న 73వ ర్యాంకు, మేదరమెట్లకు చెందిన బి.సాయిఆకాష్ 75వ ర్యాంకు, తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలెంకు చెందిన గొల్లపూడి దివ్యశ్రీ 123వ ర్యాంకు, కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన సి.హెచ్.సాయి సమజ్ఞ 186వ ర్యాంకు సాధించారు. ఒంగోలు గద్దలగుంటకు చెందిన ఆకాంక్ష 192, దర్శి మండలం పాపిరెడ్డి పాలెంకు చెందిన ఎం.అనూహ్యరెడ్డి 193వ ర్యాంకు, ఒంగోలుకు చెందిన వి.గౌతమ్ 210, ఒంగోలుకు చెందిన ఆర్.జయకిశోర్ 241వ ర్యాంకు సాధించారు.


ప్రభుత్వ ముద్ర ఉన్న కవర్‌తో పాఠశాలలకు చేరిన చిక్కీలు

రంగు మారింది!

- చిక్కీల కవర్‌పై వైసీపీ రంగులు, జగన్ బొమ్మ తొలగింపు
- రాష్ట్ర ప్రభుత్వ ముద్రతో సరఫరా

ఒంగోలు (విద్య), జూన్ 11 : పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం(గోరుముద్ద)లో అందిస్తున్న చిక్కీపై కవరు రంగు మారింది. ప్రచార పిచ్చికి పరాకాష్టగా ఇప్పటివరకు విద్యార్థులకు వైసీపీ జెండా రంగు, జగన్ బొమ్మతో ఉన్న కవర్లలో చిక్కీలను అందించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో వారం లోపే చిక్కీల కవర్ రంగును మార్చారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న కవర్‌పై జగన్ బొమ్మ తొలగించి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం ముద్రించి ఇస్తున్నారు కొత్తకవర్‌తో ఉన్న చిక్కీలు ప్రస్తుతం స్కూళ్లకు చేరాయి.



గతంలో వైసీపీ రంగు, జగన్ బొమ్మతో ఇచ్చిన చిక్కీలు

దింపుడుకల్లం ఆశలు!

- కేడర్‌ను కాపాడుకునే ప్రయత్నంలో వైసీపీ
- ఒంగోలు మేయర్, కార్పొరేటర్లతో బాలినేని భేటీ
- తొందరపడకండి.. రెండు రోజుల్లో ఒంగోలు వస్తా
- ఇతర మునిసిపాలిటీల్లోనూ ఇదే తంతు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

కీలకమైన కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పదవుల్లో ఉన్న వైసీపీ శ్రేణులను కాపాడుకునేందుకు ఆ పార్టీ నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పోలోమని అధికార టీడీపీలో చేరేందుకు చైర్మన్లు, కార్పొరేటర్లు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేతలు కొందరు దింపుడు కల్లం ఆశలతో ప్రయత్నాలు చేస్తుండటం విశేషం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు మార్కాపురం, కందుకూరు, చీరాల మునిసిపాలిటీలు.. అద్దంకి, చీమకుర్తి, దర్శి, కనిగిరి, గిద్దలూరు నగరపంచాయతీల్లో పాలక మండళ్లు ఉన్నాయి. ఇందులో దర్శి మినహా అన్నీ వైసీపీ చేతిలో ఉన్నాయి. అయితే అన్ని నగరాలు, పట్టణాల్లో ప్రజలు టీడీపీ కూటమికి పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికలో అన్నిచోట్లా టీడీపీ అభ్యర్థులకే భారీ ఆధిక్యతలు లభించాయి. ఆ విషయాన్ని ముందుగా పసిగట్టిన కొందరు వైసీపీ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పోలింగ్‌కు ముందే టీడీపీలో చేరిపోయారు. ఫలితాల అనంతరం వైసీపీ మట్టికరవడంతో పార్టీ ఫిరాయించేందుకు మిగిలిన వారు సిద్ధమయ్యారు. జిల్లాలో దర్శి మినహా ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు అన్ని మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు ఉన్న ప్రాంతాల్లో ఎమ్మెల్యేలుగా టీడీపీ నాయకులే గెలుపొందారు. దీంతో తాజాగా ఎక్కడికక్కడ వైసీపీ చైర్మన్లు, కార్పొరేటర్లు ఎక్కువమంది టీడీపీ వైపు దృష్టి సారించారు. అందులో ప్రధానంగా ప్రతిష్ఠాత్మకమైన ఒంగోలు కార్పొరేషన్‌లోని వైసీపీ శ్రేణుల్లో కదలికలు రావడం విశేషం. దీంతో ఓటమి బాధలో ఉన్న వైసీపీ అభ్యర్థుల్లో కొందరు పార్టీ మారే ఉద్దేశంలో ఉన్న వారిని కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించారు. కొందరు ఓటమి చెందిన వైసీపీ అభ్యర్థులు అయితే అడ్రస్ లేరు. మరికొందరు వేచి చూసే ధోరణిలో సైలెంట్‌గా ఉన్నారు. ఒకరిద్దరు మాత్రమే జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు.

మేయర్, కార్పొరేటర్లతో బాలినేని భేటీ

ఒంగోలు మేయర్ సుజాత వైసీపీలో అత్యధిక మంది కార్పొరేటర్లు సమావేశమై తాజా పరిస్థితిపై చర్చించుకోవడం, ఎమ్మెల్యే జనార్దన్‌ను కలిసేందుకు మేయర్ సమాచారం పంపటం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో బాలినేని మేయర్, కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీలో మేయర్‌తో కలిపి 38 మంది కార్పొరేటర్లు ఉండగా సుమారు 27మంది భేటీకి హాజరైనట్లు తెలిసింది. అందరికన్నా ముందే హైదరాబాద్ చేరిన మేయర్ బాలినేనిని ప్రత్యేకంగా కలిసి మాట్లాడినట్లు కూడా సమాచారం. తిరిగి మంగళవారం మధ్యాహ్నం బాలినేని అందరితో సమావేశమైనప్పుడు చాలాసేపు నిశ్శబ్ద వాతావరణం నెలకొన్నట్లు తెలిసింది. కొందరు టీడీపీలో చేరేందుకు సిద్ధమైన విషయాన్ని బాలినేని ప్రస్తావిస్తూ తొందరెందుకు వేచిచూడండి అన్నట్లు సమాచారం. రెండు, మూడు రోజుల్లో ఒంగోలు వస్తా.. అక్కడే మాట్లాడుకుందామని చెప్పినట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే గడువు ప్రభుత్వం తగ్గిస్తుందా.. లేదా అనేది చూద్దాం. ప్రభుత్వం పోకడ ఎలా ఉందో గమనిద్దాం అని బాలినేని అన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టిన ఎమ్మెల్యే దామచర్ల కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే పలువురు గోడ దూకేందుకు సిద్ధంగానే ఉన్నట్లుగా సమాచారం.

శ్రీప్రతిభ విద్యార్థులు విజయఢంకా



ర్యాంకులు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు

ఒంగోలు(విద్య), జూన్ 11: ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాల్లో ఒంగోలులోని శ్రీప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. డి.విష్ణువర్ధన్‌రెడ్డి 660 ర్యాంకు, వి.నందినిచౌదరి 1552, సీహెచ్.హరిబాబు 1659, ఎ. ఖీత 1823, ఎన్.వెంకట తరుణ్‌కృష్ణ 1885, రవిమహేష్‌చౌదరి 2420, పి.గోపవర్ధన్ 2566, కె.పూజిత 2648, జి.మోహితసాయి 2988, ఎ.శ్వేత 4141, జి.కవిత 4260. టివెంకటఅవినాష్‌నాయుడు 4267, ఇ.వెంకటసాహేత్ 4869 ర్యాంకులు సాధించారు. అలాగే 5వేలలోపు 13మంది, 10వేలలోపు 23మంది, 15వేలలోపు 44మంది, 20వేలలోపు 51మంది, 25వేలలోపు 75 మంది, 30వేలలోపు 90మంది, 35వేలలోపు 101 మంది ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల ఛైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్‌ఛైర్మన్ నల్లూరి సీతారామాంజనేయులు, సీఈవో నల్లూరి జయప్రకాష్‌నారాయణ్ అభినందించారు.

శ్రీసరస్వతి విద్యార్థుల విజయభేరి



ర్యాంకర్లను అభినందిస్తున్న ఛైర్మన్ రమణారెడ్డి

ఒంగోలు(విద్య), జూన్ 11: ఎంసెట్ ఫలితాల్లో ఒంగోలులోని శ్రీసరస్వతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. కె.సాకేత్‌సాయిరాం 425వ ర్యాంకు సాధించారు. ఆర్.చంద్రవిహారిక 1076, కె.గోపిచంద్ 1275, ఎన్.ఇంద్రసేనారెడ్డి 1592 ర్యాంకు సాధించారు నలుగురు విద్యార్థులు రెండువేలలోపు, 32మంది విద్యార్థులు పది వేలలోపు, 89మంది విద్యార్థులు 20వేలలోపు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాల ఆవరణలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల ఛైర్మన్ ఏవీ.రమణారెడ్డి, డైరెక్టర్లు ఎ.గణేష్‌రెడ్డి, ఎ.గంగాశంకరరెడ్డి, సీఈవో ఎస్‌వీ.సురేష్, డీన్, ప్రిన్సిపాల్స్ అభినందించారు.

శ్రీహర్షిణి విద్యార్థుల విజయకేతనం



ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినులు

ఒంగోలు(విద్య), జూన్ 11: ఎంసెట్‌లో ఒంగోలులోని శ్రీహర్షిణి విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఆవుల అర్చన 5435, గొర్రెముచ్చు అనూష 7709, ఇడమకంటి జాహ్నవి 9114వ ర్యాంకులు సాధించారు. అలాగే 12మంది 10వేల పైగా ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కళాశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ గోరంట్ల రవికుమార్, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డీన్ డి.ఆంజనేయులు అభినందించారు.

సత్తా చాటిన 'ఉమామహేశ్వర'

ఒంగోలు(విద్య), జూన్ 11: ఎంసెట్ ఇంజనీరింగ్ ఫలితాల్లో ఒంగోలులోని ఉమామహేశ్వర జూనియర్ కాలేజీ విద్యార్థులు సత్తా చాటారు. ఎం.భవాని 6838, బి.అనిత 8379, ఎం.దేవిప్రియ 12663, కె.హనుమ 12335, ఎంవీ.మమత 16367, ఎస్‌కే.సమీరా 16832, ఎం.వర్షిణి 18682, వై.త్రిలోచనరెడ్డి 19991 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్థానిక కాలేజీలో మంగళవారం డైరెక్టర్స్ సి.మల్లేశ్వరరావు, సి.జయలక్ష్మి అభినందించారు.

రేస్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు(విద్య), జూన్ 11: ఒంగోలులోని రేస్ అకాడమీ విద్యార్థులు ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించారు. ఎం.పావని 948, వి.సాయిఅమృత్‌రెడ్డి 2090, యాదాల లీయో 9630, వి.వైష్ణవి 10707 ర్యాంకు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకాడమీ ప్రతినిధులు అభినందించారు.

ఎస్టీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో సికెల్‌సెల్ అనీమియా వ్యాధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా శిక్షణ నోడల్ అధికారి డాక్టర్ రాహుల్ సూచించారు. ఒంగోలులోని వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం వైద్యాధికారులు, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 40 ఏ ళ్ళలోపు వయస్సు ఉన్న ఎస్టీ జనాభా కలిగి ఉన్న ప్రాంత ప్రజలందరినీ అనీమియా కిట్స్ ద్వారా పరీక్షించి ఆ తర్వాత అవసరమైన వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్, జిల్లా ఉపవైద్యాధికారి మాధవీలత, డి.శ్రీనివాసులు, డీవీ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటకు పలువురి అభినందనలు





ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న ఎన్‌జీవో సంఘం నేతలు, మార్కాపురం ప్రాంత నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు లోక్‌సభ సభ్యుడుగా ఘన విజయం సాధించిన మాగుంట శ్రీనివాసులురెడ్డిని పలువురు అభినందించారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయానికి మంగళవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన టీడీపీ శ్రేణులు, అభిమానులతో పాటు వివిధ వర్గాల ప్రజలు తరలి రావడంతో కోలాహలం నెలకొంది. మరో వైపు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ప్రముఖులు, వ్యాపార, వాణిజ్యసంస్థల ప్రతినిధులను మాగుంటను కలిసి అభినందించారు. ఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు కూచిపూడి శరత్‌బాబు ఆధ్వర్యంలో మాగుంటను కలిసి బొకే అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ఎం.వెంకటేశ్వర్లు, శివకుమార్, ఏడుకొండలు, రవి, కోటేశ్వరమ్మ, విజయ్, ప్రసన్న, కిషోర్, రామాంజనేయులు, మాధవి, మంజేష్, షరీఫ్, సునీల్, రవితేజ తదితరులు పాల్గొన్నారు. అలాఏ ఎంపీ ఎంపీ మాగుంటను జిల్లా వాటర్ ప్లాంట్ అసోసియేషన్ నాయకులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో నల్లూరి ఉమామహేశ్వరరావు, ఉంగరాల శివకుమార్, యానాదిరావు, సుబ్బారావు, సాంబశివరావు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల విలీనాన్ని రద్దు చేయాలి

● యూటీఎఫ్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

ఒంగోలు(విద్య), జూన్ 11: పాఠశాలల విలీనాన్ని రద్దు చేసి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ఎస్.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని ఎన్‌జీవోభవన్‌లో మంగళవారం జరిగిన యూటీఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఓవీ.వీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల విద్యావ్యవస్థను విచ్ఛిన్నం చేసిన 117 జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ జీవో వల్ల పాఠశాల వ్యవస్థ ఉనికి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. పాఠశాలల్లో ఒకే తరహా సిలబస్‌ను ప్రవేశపెట్టాలని, టీచర్ పోస్టులను భర్తీ చేసి తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని, టీచర్లను కేవలం బోధనకే పరిమితం చేయాలన్నారు. అమ్మకువందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేయాలన్నారు. సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, డి.వీరాంజనేయులు, అబ్దుల్‌హై, జి.ఉమామహేశ్వరి, చిన్నస్వామి, ఎం.రాము, జేవీవీ ప్రధాన కార్యదర్శి రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలి

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మాధవరావు



మాట్లాడుతున్న మాధవరావు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఎరువులు, విత్తనాలను వెంటనే సబ్సిడీతో సరఫరా చేయాలని డిమాండ్ చేయాలని ఈనెల 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మాధవరావు తెలిపారు. ఒంగోలులోని సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు, గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించడం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు 200 రోజులు పనిదినాలు కల్పించి రూ.600 రోజు కూలీ ఉండాలని తీర్మానించారు. గత ప్రభుత్వం 1977 అసైన్‌మెంట్ చట్టాన్ని సవరించిందని, ఆ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరింది. సమావేశంలో చిట్టిపాటి వెంకటేశ్వర్లు, వై.నరసింహులు, కె.నాంచార్లు, బుచ్చిరెడ్డి, మేకల ప్రసాద్, సీఎస్.సాగర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

22న ఏరువాకపౌర్ణమిని విజయవంతం చేయాలి

● ఏపీ రైతు సంఘం పిలుపు



మాట్లాడుతున్న ప్రసాద్

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న జరగనున్న ఏరువాక పౌర్ణమిని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో మంగళవారం జరిగిన రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి వడ్డె హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. రైతులకు ఎకరాకు సాగు సాయం కింద రూ.15వేలు అందించాలని, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందించాలన్నారు. డీజిల్, పెట్రోలును రాయితీపై ఇవ్వాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై పనిచేసే కార్యకర్తలకు 16నెలల నుంచి గౌరవవేతనం ఇవ్వలేదన్నారు. తక్షణమే మంజూరు చేయాలని చెప్పారు. రైతు సంఘం గ్రామశాఖల ఏర్పాటు, సభ్యత్వ నమోదును త్వరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బి.రామయ్య, పీవీ.కొండయ్య, జి.బాలిరెడ్డి, లెనిన్, టీవీ.శేషయ్య, జి.ప్రసాద్, అంకయ్య, ఆంజనేయులు, సాంబశివరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించాలి

● డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్



ర్యాలీని ప్రారంభిస్తున్న సురేష్‌కుమార్



మద్దిపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: జిల్లాలో మలేరియా పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్ సూచించారు. మలేరియా నివారణ మాసోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే-డ్రైడే నిర్వహించాలన్నారు. మలేరియా నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెలాఖరు వరకు మలేరియా మాసోత్సవ కార్యక్రమాల ద్వారా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణాధికారి మాధవీలత, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: మలేరియా నివారణకు ప్రజలు కంకణబద్ధులు కావాలని డాక్టర్ ఆనంద్‌మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మద్దిపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.బాలకోటయ్య, వైద్యాధికారులు శ్రవణ్‌కుమార్, జగదీష్‌బాబు, రజితకుమారి పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకారం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

ఒంగోలు(క్రైం), జూన్ 11: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం బుధవారం విజయవాడ సమీపంలోని గన్నవరంలో జరగనుంది. దీంతో ఒంగోలు సమీపంలోని త్రోవగుంట వద్ద జాతీయరహదారిపై ట్రాఫిక్ మళింపునకు చర్యలు చేపట్టారు. ఒంగోలు వైపు నుంచి విశాఖపట్నం, విజయవాడ, కలకత్తా, ఒడిస్సా ప్రాంతాలకు వెళ్లే వాహనాలను మంగళవారం రాత్రి నుంచి త్రోవగుంట వద్ద నుంచి చీరాల వైపు మళ్ళించారు. చీరాల, బాపట్ల, అవనిగడ్డ మీదగా హనుమాన్ జంక్షన్‌కు చేరుకునేలా చర్యలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రమాణాస్వీకారానికి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు తాలుకా సీఐ భక్తవత్సలరెడ్డి తెలిపారు. అలాగే హైదరాబాద్ వెళ్లే వాహనాలు మాత్రం యథావిధిగా మేదరమెట్ల, అద్దంకి మీదుగా పిడుగురాళ్ళ వెళ్ళవచ్చని ఆయన పేర్కొన్నారు.

అద్దంకిలో ప్రభుత్వ భూముల ఆక్రమణ

ఎన్నికలవేళ వైసీపీ నేతల కనుసన్నల్లో కబ్జాలు

మరికొన్ని చోట్ల ఆక్రమించి అమ్మకాలు

ఇకనైనా అధికారులు కళ్లు తెరిచేనా..



శింగరకొండపాలెం సమీపంలో అద్దంకి కొండపై వైసీపీ నాయకుల కనుసన్నల్లో ఆక్రమించి కట్టిన నిర్మాణాలు

అద్దంకి, జూన్ 11 : అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండటంతో వైసీపీ నేతల కనుసన్నలో అద్దంకిలో ఆక్రమణల పర్వం కొనసాగింది. పట్టణంలో పలు చోట్ల ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. ఎన్నికల హడావుడి ముత్తం ముగిసినందున అధికారులు కళ్ల తెరిచి ఆక్రమణల తొలగింపు కు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే తాత్కాలిక కట్టడాల స్థానంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతో పాటు మిగిలిన ప్రాంతం కూడా ఆక్రమణదారులపరం అయ్యే అవకాశం ఉంది.

అద్దంకిలో స్థలాల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ భూములు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా ఓటింగ్ చేయించేందుకు శింగరకొండపాలెంకు చెందిన వైసీపీ నేత పేదలకు ఇళ్ల స్థలాల పేరిట అద్దంకి కొండ వద్ద సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని హడావుడిగా చదును చేయించారు. అప్పటికప్పుడే ప్లాట్లు వేసి ఇళ్లు వేసుకోమని చెప్పారు. దీంతో పలువురు పరుగులు తీసి తాత్కాలిక నిర్మాణాలు కూడా చేశారు. రెవెన్యూ సిబ్బంది పలు సార్లు వారించినా ఆక్రమణలు మాత్రం ఆగలేదు. అదే సమయంలో శింగరకొండ రోడ్డులో ఆటోనగర్‌కు సమీపంలో రెండు వైపులా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. ఇదే అదనుగా సమీప స్థలాల యజమానులు, వైసీపీ మహిళా నేత కుమ్మక్కై ఆక్రమించి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఆటోనగర్ సమీపంలోనే మున్సిపాలిటీ అవసరాల కోసం కేటాయించిన భూమిలో కూడా ఆక్రమణదారులు నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే ఊర చెరువులో స్థానిక వైసీపీ నేత కనుసన్ననలో సుమారు రెండు ఎకరాల భూమి ఆ క్రమించి అమ్మకాలు జరిగినట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ముందస్తుగానే ఊర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరై పనులు చేసే సమయంలోనే ఆక్రమిత స్థలం వదిలి మట్టి కట్ట ఏర్పాటు చేయించడం కూడా జరిగింది. అవకాశం కోసం వేసి ఉన్న సదరు నేత ఎన్నికల సమయంలో ప్లాట్ల అమ్మకాలు చేపట్టారు. సదరు ప్లాట్లలో కొందరు తాత్కాలిక నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇలా మరి కొన్ని చోట్ల కూడా ప్రభుత్వ భూములు యథేశ్చగా ఆక్రమణలు జరిగాయి. రెవెన్యూ సిబ్బంది వారించినప్పటికీ ఆ తదుపరి యథావిధిగా ఆక్రమణదారులు తమ పని తమదే అన్నట్లు తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. ఎన్నికల విధులు ముగిసినందున అధికారులు స్పందించి ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎన్నికల విధుల కోసమే తాము వచ్చినట్లు ఆక్రమణల గురించి ఫిర్యాదులు అందినా స్పందించడం లేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ భూమిని సంరక్షించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణల తొలగింపు చేస్తారా లేక కొద్దిరోజులు ఏదో విధంగా కళ్లు మూసుకొని బదిలీలలో వెళ్లి పోతారో వేచి చూడాల్సి ఉంది.

అవీ..ఇవీ..

సీఎం ప్రమాణస్వీకారం ప్రత్యక్ష వీక్షణకు ఏర్పాట్లు

ఒంగోలు(కార్పొరేషన్), జూన్ 11: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రజలు వీక్షించేందుకు ఒంగోలులో ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసినట్లు మెప్మా సీఎంఎం కొండయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రం, అంబేడ్కర్ భవనం, గాంధీపార్కులలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అందరు సీవోలు, ఆర్‌పీలు ఈ కార్యక్రమానికి పొదుపు సంఘాల సభ్యులను హాజరయ్యేలా చూడాలని కొండయ్య తెలిపారు. అలాగే తూర్పుకమ్మపాలెంలో స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, అలాగే ఒంగోలు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార ఏర్పాట్లకు ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఈ-పోస్టు ద్వారా ప్రజాప్రతినిధులకు అభినందనలు

● పోస్టల్‌శాఖ సరికొత్త పథకం

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 11 : సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్యేలకు ఈ-పోస్టు ద్వారా అభినందనలు తెలిపే అవకాశాన్ని తపాలాశాఖ కల్పించిందని పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మహ్మద్‌జాఫర్‌సాధిక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-పోస్టు ద్వారా విజయం సాధించిన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలకు హృదయపూర్వక అభినందనలు, అదేవిధంగా వారి పదవీ బాధ్యతల స్వీకరణ శుభాకాంక్షలను రూ.10 రుసుం చెల్లించి దగ్గరలో ఉన్న పోస్టాఫీసులో ఈ-పోస్టు ద్వారా అభినందనలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జేఈఈలో 'నారాయణ'కు ఉత్తమ ర్యాంకులు



హర్షిత, తేజశ్విని

ఒంగోలు(విద్య), జూన్ 11: జేఈఈ అడ్వాన్సుడ్ ఫలితాల్లో ఒంగోలులోని నారాయణ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి విజయదుందుభి మోగించారు. జాతీయ స్థాయిలో ఎస్.హర్షిత 1145 ర్యాంకు, పి.తేజశ్విని 1205, ఎన్.సంజయ్ 1409, సాయిమౌనిక 2023, ఎం.శ్రీలక్ష్మి 2950, ఎస్.సూర్యతేజ 3690, ఎం.రోహన్‌కుమార్ 4375, ఎం.జోషితాలక్ష్మి 4675 ర్యాంకులు సాధించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులను మంగళవారం స్థానిక కళాశాలలో డీజీఎం సీహెచ్.శ్రీనివాసరావు, డీన్ ఎన్.పిచ్చిరెడ్డి, ప్రిన్సిపాల్స్ సుజాత, షేక్ యాసిన్‌బాషా, ఎస్.శ్రీనివాసరావు అభినందించారు.

వాణిజ్యపన్నులశాఖలో అరాచకాలను అరికట్టాలి

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 11: వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో జరుగుతున్న అరాచకాలను అరికట్టాలని ఏపీ వాణిజ్య పన్నులశాఖ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాజుల నరసింహారావు, వి.యానాది మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఆదాయానికి వెన్నెముకగా ఉన్న వాణిజ్యపన్నుల శాఖలోని కొంతమంది ఉన్నతాధికారులు సాగించిన అరాచక విధానాల వల్ల ఈ శాఖ భ్రష్టుపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో కొంత మంది పెద్దలతో కుమ్మక్కై శాఖ పునర్వ్యవస్థీకరణ పేరుతో ప్రభుత్వాన్ని పక్కదారి పట్టించిన కొంతమంది ఉన్నతాధికారులు వందల కొద్ది కిందిస్థాయి పోస్టులను రద్దు చేసి, చిన్న ఉద్యోగులను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. వాణిజ్య పన్నులశాఖ కార్యాలయంలో జరిగిన అవినీతి, అక్రమాలపై నూతన ప్రభుత్వం విచారణ చేసి న్యాయం చేయాలని వారు కోరారు.

నేడు కాపు కమ్యూనిటీ హాలు కమిటీ సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: ఒంగోలులోని కాపు కమ్యూనిటీ హాల్ అండ్ కాపు పేద విద్యార్థుల వసతి గృహ కమిటీ జనరల్ బాడీ సమావేశం బుధవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక రంగాభవన్‌లో జరుగుతుందని గాదె వెంకటకృష్ణారావు, చాకిరి ధనుంజయ, ఆరిగ శంకర్, సంజీవ, జల్లిపల్లి పూర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని, అందువల్ల సభ్యులందరూ పాల్గొనాలని వారు కోరారు.

నేటి నుంచి పాఠశాలల్లో పర్యావరణ చైతన్య కార్యక్రమాలు

ఒంగోలు(విద్య), జూన్ 11: ఏపీఎన్‌జీసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బుధవారం నుంచి పర్యావరణ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో సుభద్ర, ఎన్‌జీసీ కో ఆర్డినేటర్ సజీవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి ఈనెల 19వతేదీ వరకు జరిగే రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం జిల్లా సమన్వయకర్తలను నియమించినట్లు వారు పేర్కొన్నారు.

జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేయాలి



సూర్యనారాయణను సత్కరిస్తున్న నాయకులు

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11 : జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్.సూర్యనారాయణ సూచించారు. జిల్లా సంఘం నాయకులు మంగళవారం విజయవాడలో సూర్యనారాయణను కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను కొత్తప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్‌కుమార్‌రెడ్డి, వరకుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి, టౌన్ అధ్యక్షుడు కేపీ.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేట్‌ల విధానాన్ని అమలు చేయాలి

మద్దిపాడు, జూన్ 11: ఉపాధి పనులలో మేట్‌ల విధానాన్ని అమలు చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి రఘురాం పేర్కొన్నారు. నాగన్నపాలెంలో జరుగుతున్న ఉపాధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పే స్లిప్పులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, జూన్ 11: మోటార్‌సైకిల్ అదుపుతప్పి యువకునికి గాయాలైన సంఘటన మంగళవారం గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రం వద్ద జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. ఒంగోలు నుంచి మేదరమెట్ల వైపు మోటార్‌సైకిల్‌పై వెళ్తూ కారును అధిగమించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో ఒంగోలుకు చెందిన పి.రామిరెడ్డి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు.

వెబ్‌సైట్‌లో టీచర్ల సీనియారిటీ జాబితాలు

ఒంగోలు(విద్య), జూన్ 11: జిల్లాలోని స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల సీనియారిటీ జాబితాలను డీఈవో ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో సుభద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితాలను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 15వతేదీ సాయంత్రం ఐదుగంటల లోపు తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలను ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, ఉప విద్యాధికారుల ద్వారా డీఈవోకు అర్జీరూపంలో అందజేయాలని సూచించారు.

ఓబన్నపాలెం టీడీపీ నాయకుల పాదయాత్ర



శింగరకొండకు బయలుదేరిన నాయకులు

నాగులుప్పలపాడు, జూన్ 11 : సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడంతో ఓబన్నపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, తెలుగు మహిళలు మంగళవారం శింగరకొండకు పాదయాత్రగా వెళ్లారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్టా అంజయ్య ఆధ్వర్యంలో పోలినేని రమేష్, కట్టా రాంబాబు, పోలినేని పృథ్వి, పోలినేని శ్రీదేవి, కాపులూరి వెంకటేశ్వరి, పోలినేని రజని, కడెం కొండమ్మతో పాటు మరో 50 మంది వేకువజామున గ్రామంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా శింగరకొండ దేవస్థానం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి మొక్కులు తీర్చుకున్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సీపీఐ నాయకులు

మద్దిపాడు, జూన్ 11: గుండ్లకమ్మ ప్రాజెక్టును మంగళవారం సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్, పలువురు నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండ్లకమ్మ గేట్లు విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. తక్షణం గేట్లకు మరమ్మతులు చేపట్టి రైతులకు నీరు ఇవ్వాలన్నారు. పాలకులు, అధికారులు సమన్వయంతో పని చేసి రైతుకు సాగునీరు, ఒంగోలుకు రోజు మార్చి రోజు తాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో హనుమారెడ్డి, పావులూరు అంజయ్య, వరహాలు చౌదరి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

అంకమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న పూర్ణచంద్రరావు, టీడీపీ నాయకులు

కొండపి, జూన్ 11: మండలంలోని వెన్నూరు అంకమ్మ ఆలయంలో టీడీపీ సీనియర్ నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామంలోని కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి నివాసంలో మండలంలోని నాయకులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో పొన్నలూరు మండల మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, టీడీపీ మండల నాయకులు తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, చాగంరెడ్డి నరసారెడ్డి, దామా మురళి, తానికొండ వెంకటేశ్వర్లు, మూగచింతల శేషయ్య, మారెడ్డి సుబ్బారెడ్డి, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రావిపాటి వెంకట్రావు, చిన్నం వీరాస్వామి, చింతల వెంకట్రావు, తెలుగు యువత నాయకులు కొర్రపాటి వసంతరాయుడు, షేక్ ఖాజాషా, దేపూరి మస్తాన్, కందిమళ్ల రమేష్ పాల్గొన్నారు.

బాబు ప్రమాణం ప్రత్యక్ష వీక్షణకు ఏర్పాట్లు

పలుచోట్ల ఎల్ఈడీ స్ర్కీన్‌లు

ప్రభుత్వ కార్యాలయాలు జిగేల్



విద్యుత్ దీపాలతో కొండపి సచివాలయం

కొండపి, జూన్ 11 : ముఖ్యమంత్రిగా చంద్రబాబు బుధవారం చేయనున్న ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజానీకం తిలకించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. అన్ని మండల పరిషత్ సమావేశం హాళ్లలో ఎల్ఈడీ స్ర్కీన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో అవకాశం ఉన్న చోట టీవీల ద్వారా ప్రసారాలు వీక్షించేలా చూస్తున్నారు. అన్ని సచివాలయాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

టంగుటూరులో..



విద్యుత్ కాంతుల్లో తహసీల్దార్ ఆఫీస్

టంగుటూరు : టంగుటూరులో ప్రభుత్వ కార్యాలయాలు సరికొత్త శోభ సంతరించుకున్నాయి. బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలతోపాటు పలు సచివాయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

మండల పరిషత్ సమావేశం మ.మ



మాట్లాడుతున్న తహసీల్దార్ భవానీశంకర్

సింగరాయకొండ, జూన్ 11 : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా ముగిసింది. బుధవారం స్థానిక కార్యాలయంలో ఎంపీపీ కట్టా శోభారాణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి 19 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను కేవలం 9 మంది మాత్రమే హాజరయ్యారు. అధికారులు కూడా పూర్తిస్థాయిలో రాలేదు. దీంతో ప్రజల సమస్యలపై చర్చించకుండానే సమావేశాన్ని మమ అనిపించారు. ఎంపీడీవో నాగేష్‌కుమారి, తహసీల్దార్ భవానీశంకర్, కోఆప్షన్ సభ్యుడు షేక్ సర్దార్, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మోకాళ్లపై శింగరకొండ మెట్లు ఎక్కిన వృద్ధుడు

టీడీపీ విజయంతో తీర్చుకున్న మొక్కు



మెట్లపై మోకాళ్లతో ఎక్కుతున్న కాంతయ్య, టీడీపీ నేతలు

అద్దంకి, జూన్ 11 : టీడీపీ అధికారంలోకి రావడం, అద్దంకి నియోజకవర్గం నుంచి మరోసారి గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించడంతో అద్దంకి పట్టణం నర్రావారిపాలెంకు చెందిన టీడీపీ నేత నర్రా కాంతయ్య మంగళవారం శింగరకొండలో కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్లపై ఎక్కి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. 67 సంవత్సరాల వయస్సులో కాంతయ్య మోకాళ్లపై ఎక్కడం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ నర్రావుల కొండలు, టీడీపీ అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, కుందారపు రామారావు, మాదాల రామాంజనేయులు, నర్రా శ్రీనివాసరావు, గుంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని 3 గేదెలు మృతి

ఇంకొల్లు, జూన్ 11 : ఇంకొల్లు నుంచి కడవకుదురు ఆర్అండ్‌బీ రహదారిలో భీమవరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మూడు గేదెలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కారంచేడు మండలం కేశవరప్పాడుకు చెందిన వలేరు సుబ్బారావుకు చెందిన 3 గేదెలను రోజుమాదిరిగా మేతకు విడిచిపెట్టారు. సాయంత్రం వరకు తిరిగి రాలేదని విచారణ చేయగా భీమవరం సమీపంలో వాహనం ఢీకొన్నట్లు సమాచారం తెలిసిందన్నారు. గుర్తుతెలియని బస్సు ఢీకొని మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయని సమీపంలో వారు చెప్పినట్లు బాధితుడు సుబ్బారావు తెలిపారు. కుటుంబ జీవనాధారమైన మూడు గేదెలు ఒక్కసారిగా చనిపోవడంతో సుబ్బారావు లబోదిబోమన్నారు. వీటి విలువ సుమారు రూ.2.5లక్షలు ఉంటాయన్నారు. ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మల్లికార్జునరావు పరిశీలించి వివరాలు సేకరించారు. తమకు న్యాయం చేయాలని బాధితుడు విన్నవించారు.

పెరిదేపి విద్యార్థికి రాష్ట్రస్థాయిలో 38వ ర్యాంక్



ప్రదీప్‌చంద్ర

కొండపి, జూన్ 11 : ఏపీఈఏపీ సెట్ ఫలితాల్లో పెరిదేపి గ్రామానికి చెందిన ముప్పరాజు వెంకట ప్రదీప్‌చంద్ర సత్తా చాటారు. రాష్ట్రస్థాయిలో 38వ ర్యాంకు సాధించారు. ఆయన టీఎస్ ఎంసెట్‌లోనూ 28వ ర్యాంక్ కైవసం చేసుకున్నారు. నీట్‌లో కూడా 720కు 700 మార్కులు సాధించి ఓపెన్ కేటగిరీలో ఆల్ ఇండియా 2,262వ ర్యాంక్ సాధించారు. ప్రదీప్‌చంద్ర తండ్రి ముప్పరాజు శ్రీనివాసులు ఉపాధ్యాయుడు. మండలంలోని తాటాకులపాలెం ఎంపీయూపీఎస్‌లో ఎస్‌జీటీగా పనిచేస్తున్నారు. తల్లి వెంకటసంధ్యారాణి గృహిణి. ప్రదీప్‌చంద్ర 1,2,3 తరగతులు కె.ఉప్పలపాడులోని ప్రైవేటు స్కూల్‌లో, కొండపిలోని పొదిలి రోడ్డులో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4, 5 తరగతులు, 6నుంచి 10 వరకు గుడివాడ విశ్వభారతి హైస్కూల్‌లో చదివారు. ఇంటర్ విద్యను విజయవాడ నారాయణ కళాశాలలో అభ్యసించారు. ప్రదీప్‌చంద్రను అతని బాబాయి అయిన యూటీఎఫ్ నాయకుడు ముప్పరాజు వీరయ్యతోపాటు కుటుంబ సభ్యులు, పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.

సునీల్‌శర్మ అండర్ బ్రిడ్జి రోడ్డు క్లోజ్

మూడో లైన్ నిర్మాణ పనులతో రాకపోకలు నిలిపివేత

45 రోజుల తర్వాతే పునరుద్ధరణ



బ్రిడ్జికి అడ్డంగా కట్టిన కర్రలు, పెట్టిన బారికేడ్

టంగుటూరు, జూన్ 11 : టంగుటూరులోని సునీల్‌శర్మ అండర్ బ్రిడ్జి రోడ్డును మంగళవారం మూసివేశారు. అటు వైపు రాకపోకలను ఆపివేశారు. టంగుటూరు ప్రధాన రైల్వే గేటు ఊరికి, బస్టాండ్ సెంటర్‌కు మధ్యలో ఉంటుంది. ఈ రైల్వే గేటు పడినప్పుడల్లా రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడేది. రోడ్డుపై వాహనాలు బారులు తీరి ట్రాఫిక్ జాం అయ్యేది. దీంతో సమస్య పరిష్కారానికి రెండు దశాబ్దాల క్రితం అధికారులు, అప్పటి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు దారులు వెతికారు. అందరి దృష్టి అండర్ బ్రిడ్జి వైపు మళ్లింది. పూర్వం రైల్వే అండర్ బ్రిడ్జి ఈమార్గంలో ఉండేదని, 1978 నాటి తుఫాన్‌కు కురిసిన వర్షాలకు బ్రిడ్జి పక్కనున్న చెరువు విస్తరించి దారి మూసుకుపోయినట్లు గుర్తించారు. ఈదారిని బాగు చేసి వాడుకలోకి తీసుకురావాలని నిర్ణయించారు. టీడీపీ నాయకులంతా అప్పటి కలెక్టర్ సునీల్‌శర్మను కలిశారు. ఆయనకు గ్రామ పరిస్థితి, అండర్ బ్రిడ్జి అవసరాన్ని వివరించారు. వెంటనే సునీల్‌శర్మ టంగుటూరు వచ్చి పరిస్థితిని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు కలెక్టర్ అండర్ బ్రిడ్జి రోడ్డు పునర్నిర్మాణానికి కావలసిన రూ.15 లక్షలు అప్పటికప్పుడు మంజూరు చేశారు. వీటితో అండర్ బ్రిడ్జి రోడ్డు నిర్మాణం జరిగింది. అప్పటి నుంచి రైల్వే గేటుపడిన ప్రతిసారీ వాహనదారులంతా ఈ మార్గంలో ప్రయాణిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. సునీల్‌శర్మకు కృతజ్ఞతగా ఆయన పేరునే అప్పట్లో ఈరోడ్డుకు పెట్టారు.

మూడో లైన్ బ్రిడ్జి పనులతో మూసివేత

ప్రస్తుతం మూడో రైల్వే లైన్ పనులు చేస్తున్నారు. అక్కడ కూడా అండర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. దీంతో ఈమార్గాన్ని మూసివేశారు. మంగళవారం నుంచి 45 రోజులు ఈ దారిలో రాకపోకలు నిలిపివేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. దీంతో మళ్లీ పాత కష్టాలు ప్రారంభమయ్యాయి. ఈప్రాంతంలో అప్పటికీ ఇప్పటికీ వాహనాల సంఖ్య మూడు, నాలుగు రెట్లు పెరిగింది. అండర్ బ్రిడ్జి రోడ్డు తిరిగి వాడుకలోకి వచ్చే వరకు వాహన చోదకులకు తిప్పలు తప్పవు.

రూ.5 వేలు కొట్టు.. బంకు పెట్టుకో..

● మున్సిపాలిటీ పరిధిలోని స్థలం నుంచి వైసీపీ నేత నెలవారీ వసూలు ● చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు



ఈ బంకుల నుంచే అక్రమంగా అద్దెలు వసూలుచేస్తోంది

మార్కాపురం, జూన్ 11: పట్టణంలో మున్సిపాలిటీ కాలువ పక్కన ఆర్అండ్‌బీ స్థలాలు అవి. వాటి వెనుక స్థలానికి సంబంధించి ఆర్టీసీ సంస్థకు ఓ వైసీపీ నాయకుడి కుటుంబానికి కోర్టులో వివాదం నడుస్తోంది. 2019 వరకు అక్కడ చిన్నపాటి బంకులు పెట్టుకొని పేదలు పొట్టపోసుకున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అక్కడ బంకులు తీసేశారు. కోర్టు వివాదం పరిష్కారం కాలేదు. కానీ అధికారం చేతిలో ఉండటంతో ఓ వైసీపీ నాయకుడికి దుర్బుద్ధి పుట్టింది. చిరు వ్యాపారాలు చేసుకునే వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని బంకులు ఏర్పాటు చేసుకున్న వారి నుంచి నెలకు అక్రమంగా రూ.5 వేలు వసూలు చేస్తున్నాడు. ఆ స్థలం పొడవునా ఇప్పటివరకు సుమారు 30 బంకులు వెలిశాయి. నెలకు రూ.లక్షన్నర వరకు బంకుల వాళ్ల వద్ద వసూలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నాడు. ఈ తతంగమంతా మున్సిపాలిటీ అధికారులకు తెలిసినా వైసీపీ నాయకుడు కావడంతో కిమ్మనకుండా చోద్యం చూస్తున్నారు.

కోర్టులో వివాదం నడుస్తున్నా ఆగని వసూళ్లు

స్థానిక కళాశాల రోడ్డులో 252/1బీ సర్వే నంబరులో 5.47 ఎకరాలను ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసేందుకు 1986లో ప్రైవేటు వ్యక్తుల వద్ద కొనుగోలు చేసింది. అప్పట్లోనే సుమారు 3.00 ఎకరాల్లో డిపో నిర్మాణం చేశారు. మిగిలిన 2.47 ఎకరాలను ఖాళీగా వదిలారు. అప్పట్లోనే భూములు ఇచ్చిన వారికి ఆర్టీసీ సంస్థ పరిహారం అందజేసింది. కాలక్రమంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఖాళీ స్థలంపై కన్నేసిన అప్పటి భూ యజమానులు తక్కువ మొత్తంలో పరిహారం అందింది. దీంతో ఖాళీగా ఉన్న స్థలాన్ని అయినా తిరిగి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఆర్టీసీకి, భూయజమానులకు మధ్య కోర్టులో పెండింగ్‌లోనే ఉంది. కానీ ప్రస్తుతం ఆ భూమిని అమ్మిన వారసుల్లో ఒకరైన వైసీపీ నాయకుడు చివరికి రోడ్డుపక్కన బంకుల వారి వద్ద అక్రమంగా అద్దెలు వసూలు చేస్తున్నాడు.

ఆక్రమిత పన్ను సంవత్సరానికి రూ.2 వేలు

పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి కాలువలపై ఎవరైనా బంకులు ఏర్పాటు చేసుకుంటే పట్టణ ప్రణాళిక విభాగం ఆక్రమిత పన్ను వసూలు చేస్తుంది. ఆ విధంగా చూసినా పట్టణంలోని ఏ ప్రాంతంలో కూడా సంవత్సరానికి రూ.2 వేలకు మించి బంకులు ఏర్పాటు చేసుకున్న వాళ్లు మున్సిపాలిటీకి చెల్లించడంలేదు. కానీ ఎలాంటి సంబంధం లేకపోయినా ఆర్టీసీ డిపో సమీపంలో మాత్రం కేవలం స్థలం ముందు మున్సిపాలిటీ కాలువ, ఆర్అండ్‌బీకి చెందిన స్థలంలో బంకులు పెట్టుకున్నా, వైసీపీ జలగలు వదలడం లేదు. ముక్కుపిండి మరీ నెలకు వేలల్లో చిరు వ్యాపారులను దోచేయడం గమనార్హం. ఇందంతా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, అధికారులకు తెలిసినా అస్మదీయుడు కావడంతో చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

నీరు, మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన



పొలంలో మట్టి పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

మార్కాపురం రూరల్, జూన్ 11: మండలంలోని వేములకోట గ్రామంలో ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో డిజిటల్ గ్రీన్ వారి ఆధ్వర్యంలో రైతులకు నీరు, మట్టి పరీక్షలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ గ్రీన్ జిల్లా కోఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ.. మట్టి పరీక్షలు ఎలా చేయాలి, వాటి వలన కలిగే ఉపయోగాలైన నేలలో ఉదజని సూచిక, స్థూల సూక్ష్మ పోష కాల లభ్యత ఎంతమేర ఉందనే విషయాలు తెలుస్తాయన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలకు అనుగుణంగా తగు మోతాదులోనే రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగించుకోవాలన్నారు. రైతులకు పెట్టుబడి తగ్గడమే గాక, మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు, మండలంలోని వీఏఏ శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి రమేష్, మండలంలోని వీఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

ఘనంగా నీలంపాటి లక్ష్మీఅమ్మవారి తిరునాళ్ల



పూజలందుకుంటున్న నీలంపాటి అమ్మవారు

తర్లుపాడు, జూన్ 11: తర్లుపాడులో వెలసిన శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి 14వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఓరుగంటి వెంకట ప్రసాద్‌శర్మ, పవన్ కుమార్‌శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి తర్లుపాడు పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి భజన కార్యక్రమం సిరిగిరిపాడు బృందంతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.

మంచి నీటి వాల్వ్‌లో వ్యర్థాలు

● పట్టించుకోని పంచాయితీ సిబ్బంది

కంభం, జూన్ 11 : కంభం పంచాయతీ పరిధిలోని పలువీధులకు తాగు నీటిని వదిలే వాల్వ్‌ల గోతుల్లో వ్యర్థాలతో కూడిన మురికినీరు నిలిచి ఉంటోంది. దీంతో ఆ ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం వస్తోంది. వాల్వ్ లోనుంచి నీటిని వదిలే పంచాయతీ సిబ్బంది వాల్వ్ తిప్పినపుడు గుంతల్లో నిలిచి వున్న మురికినీరు పైపుల ద్వారా వెళుతోంది. కలుషితమైన ఈ నీటిని ప్రజలు తాగినా, వినియోగించుకున్నా, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాల్మీకి నగర్‌లోని ఓ వాల్వ్ గుంతల్లో వ్యర్థాలన్నీ పేరుకుపోయి కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా వాల్వ్ గుంతలను శుభ్రం చేయడంతోపాటు వాల్వ్‌ల నుంచి నీరు లీకు కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

కారు, లారీ ఢీ.. ఒకరి మృతి



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై సాంబశివయ్య

త్రిపురాంతకం, జూన్ 11: కారు-లారీ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారులోని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కేశినేనిపల్లి ఫ్లైఓవర్ వద్ద మంగళవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.., కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ఎం.ఓబులేసుడు(35) సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. కాగా భార్య పిల్లల వద్దకు సెలవుపై వచ్చి విజయవాడ నుంచి కారులో పోరుమామిళ్ల వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓబులేసుడు కారులోనే ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కారులో నుంచి తొలగించి, కారును రోడ్డు పక్కకు జరిపారు. వివరాలు సేకరించిన ఎస్సై వి.సాంబశివయ్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కారు, బైకు ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు



గాయపడ్డ పరశురామ్

మార్కాపురం, జూన్ 11: ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొనడంతో ఓ యువకుడికి తీవ్రగాయమైంది. ఈ ఘటన స్థానిక చెరువుకట్టపై మంగళవారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసుల కథనం మేరకు, పొన్నలూరు మండలం పెద్దవెంకట పాలెం గ్రామానికి చెందిన కె.పరశురాం అనే యువకుడు మార్కాపురం పనిమీద వచ్చాడు. ఇక్కడ పనిచూసుకొని సాయంత్రం స్వగ్రామానికి మోటార్ బైక్‌పై బయలు దేరాడు. స్థానిక చెరువుకట్టపైన మలుపు వద్ద గుంత ఉండడంతో తప్పించబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడు. దీంతో తల, చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో యువకుడిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రగాయం కావడంతో అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

రూ.5 వేలు కొట్టు.. బంకు పెట్టు..



ఈ బంకుల నుంచే అక్రమంగా అద్దెలు వసూలుచేస్తోంది

● మున్సిపాలిటీ పరిధిలోని స్థలం నుంచి వైసీపీ నేత నెలవారి వసూలు ● చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

మార్కాపురం, జూన్ 11: పట్టణంలో మున్సిపాలిటీ కాలువ పక్కన ఆర్అండ్‌బీ స్థలాలు అవి. వాటి వెనుక స్థలానికి సంబంధించి ఆర్టీసీ సంస్థకు ఓ వైసీపీ నాయకుడి కుటుంబానికి కోర్టులో వివాదం నడుస్తోంది. 2019 వరకు అక్కడ చిన్నపాటి బంకులు పెట్టుకొని పేదలు పొట్టపోసుకున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అక్కడ బంకులు తీసేశారు. కోర్టు వివాదం పరిష్కారం కాలేదు. కానీ అధికారం చేతిలో ఉండటంతో ఓ వైసీపీ నాయకుడికి దుర్బుద్ధి పుట్టింది. చిరు వ్యాపారాలు చేసుకునే వారి అవసరాన్ని ఆసరాగా చేసుకొని బంకులు ఏర్పాటు చేసుకున్న వారి నుంచి నెలకు అక్రమంగా రూ.5 వేలు వసూలు చేస్తున్నాడు. ఆ స్థలం పొడవునా ఇప్పటివరకు సుమారు 30 బంకులు వెలిశాయి. నెలకు రూ.లక్షన్నర వరకు బంకుల వాళ్ల వద్ద వసూలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నాడు. ఈ తతంగమంతా మున్సిపాలిటీ అధికారులకు తెలిసినా వైసీపీ నాయకుడు కావడంతో కిమ్మనకుండా చోద్యం చూస్తున్నారు.

కోర్టులో వివాదం నడుస్తున్నా ఆగని వసూళ్లు

స్థానిక కళాశాల రోడ్డులో 252/1బీ సర్వే నంబరులో 5.47 ఎకరాలను ఏపీఎస్ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసేందుకు 1986లో ప్రైవేటు వ్యక్తుల వద్ద కొనుగోలు చేసింది. అప్పట్లోనే సుమారు 3.00 ఎకరాల్లో డిపో నిర్మాణం చేశారు. మిగిలిన 2.47 ఎకరాలను ఖాళీగా వదిలారు. అప్పట్లోనే భూములు ఇచ్చిన వారికి ఆర్టీసీ సంస్థ పరిహారం అందజేసింది. కాలక్రమంలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో ఖాళీ స్థలంపై కన్నేసిన అప్పటి భూ యజమానులు తక్కువ మొత్తంలో పరిహారం అందింది. దీంతో ఖాళీగా ఉన్న స్థలాన్ని అయినా తిరిగి ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఆర్టీసీకి, భూయజమానులకు మధ్య కోర్టులో పెండింగ్‌లోనే ఉంది. కానీ ప్రస్తుతం ఆ భూమిని అమ్మిన వారసుల్లో ఒకరైన వైసీపీ నాయకుడు చివరికి రోడ్డుపక్కన బంకుల వారి వద్ద అక్రమంగా అద్దెలు వసూలు చేస్తున్నాడు.

ఆక్రమిత పన్ను సంవత్సరానికి రూ.2 వేలు

పట్టణంలో ప్రధాన రహదారుల వెంబడి కాలువలపై ఎవరైనా బంకులు ఏర్పాటు చేసుకుంటే పట్టణ ప్రణాళిక విభాగం ఆక్రమిత పన్ను వసూలు చేస్తుంది. ఆ విధంగా చూసినా పట్టణంలోని ఏ ప్రాంతంలో కూడా సంవత్సరానికి రూ.2 వేలకు మించి బంకులు ఏర్పాటు చేసుకున్న వాళ్లు మున్సిపాలిటీకి చెల్లించడంలేదు. కానీ ఎలాంటి సంబంధం లేకపోయినా ఆర్టీసీ డిపో సమీపంలో మాత్రం కేవలం స్థలం ముందు మున్సిపాలిటీ కాలువ, ఆర్అండ్‌బీకి చెందిన స్థలంలో బంకులు పెట్టుకున్నా, వైసీపీ జలగలు వదలడం లేదు. ముక్కుపిండి మరీ నెలకు వేలల్లో చిరు వ్యాపారులను దోచేయడం గమనార్హం. ఇందంతా మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, అధికారులకు తెలిసినా అస్మదీయుడు కావడంతో చూసీచూడనట్లు వదిలేస్తున్నారు.

అవీ..ఇవీ..

ఆసుపత్రి, క్యాంటీన్‌లో తనిఖీ



మిలటరీ ఆసుపత్రిలో వైద్యులతో మేజర్ జనరల్ రాకేష్

గిద్దలూరు, జూన్ 11 : పట్టణంలోని ఆర్మీ ఆసుపత్రిని, ఆర్మీ క్యాంటీన్‌ను ఆంధ్ర, తెలంగాణ సబ్ ఏరియా అధికారి మేజర్ జనరల్ రాకేష్ మనోజ్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో లభిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సైనికులు ఆయన్ను కలిసి ఆర్మీ ఆసుపత్రి ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తోందని, పూర్తి హంగులతో సొంత భవనంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్మీ క్యాంటీన్ సామర్థ్యాన్ని పెంచాలని, క్యాంటీన్‌కు కూడా సొంతభవనం ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ సైనికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆఫీస్ ఇన్‌చార్జ్ కల్నల్ ఓంప్రకాశ్, కల్నల్ వినోద్‌కన్నాన్, మాజీ సైనికుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాగుంటను కలిసిన మార్కాపురం నాయకులు



మాగుంటను అభినందిస్తున్న టీడీపీ నాయకులు

మార్కాపురం, జూన్ 11: ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని మార్కాపురం టీడీపీ నాయకులు మంగళవారం ఉదయం కలిశారు. జిల్లా కేంద్రంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పోల్‌మేనేజ్‌మెంట్ క్లస్టర్ ఇన్‌చార్జ్ కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, దుశ్శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాలపై ఇరువురు చర్చించారు. ఎంపీని కలిసిన వారిలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మార్కాపురం మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, కౌన్సిలర్ నాలి కొండయ్య, ఉలవా గోపి, బొగ్గు శేఖర్‌రెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, చిట్యాల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అందుబాటులో ఫాం-16

గిద్దలూరు, జూన్ 11 : 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయం పన్ను చెల్లించిన పింఛన్‌దారుల ఫారం-16 రిటైర్డ్ హోంలో అందుబాటులో ఉన్నాయని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, కార్యదర్శి ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 31వ తేదీలోగా ఫారం-16 ద్వారా ఆదాయం పన్ను శాఖకు ఈఫైలింగ్ చేసుకోవచ్చని, ఫారం-16 రానివారు ఫిబ్రవరి నెల పేబిల్ చూపించి ఈ-ఫైలింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో టీచర్ల సీనియారిటీ జాబితాలు

ఒంగోలు(విద్య), జూన్ 11: జిల్లాలోని స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల సీనియారిటీ జాబితాలను డీఈవో ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో సుభద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితాలను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 15వతేదీ సాయంత్రం ఐదుగంటల లోపు తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలను ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, ఉప విద్యాధికారుల ద్వారా డీఈవోకు అర్జీరూపంలో అందజేయాలని సూచించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గిద్దలూరు, జూన్ 11 : మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన చెందిన అన్నదమ్ములు శీలం లోహిత్‌కృష్ణ, సాయికృష్ణలు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి వారి మృతదేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. తల్లిదండ్రులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పూరిగుడిసె దగ్ధం

గిద్దలూరు, జూన్ 11 : విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైన ఘటన రాచర్ల మండలం ఆకవీడు గ్రామంలో చోటుచేసుకొంది. ఆకవీడు గ్రామానికి చెందిన ముప్పూరి జాన్ పూరిగుడిసెలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో ఇంట్లో ఉన్న సామానంతా కాలిపోయింది. సుమారు రూ.70వేల విలువైన ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయినట్లు జాన్ కుటుంబీకులు తెలిపారు.

కారు లారీ ఢీ, ఒకరి మృతి



ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై సాంబశివయ్య

త్రిపురాంతకం, జూన్ 11: కారు-లారీ ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారులోని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కేశినేనిపల్లి ఫ్లైఓవర్ వద్ద మంగళవారం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.., కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ఎం.ఓబులేసుడు(35) సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. కాగా భార్య పిల్లల వద్దకు సెలవుపై వచ్చి విజయవాడ నుంచి కారులో పోరుమామిళ్ల వెళ్లే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓబులేసుడు కారులోనే ఇరుక్కుని అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కారులో నుంచి తొలగించి, కారును రోడ్డు పక్కకు జరిపారు. వివరాలు సేకరించిన ఎస్సై వి.సాంబశివయ్య కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



ప్రమాదానికి గురైన కారు

కారు, బైకు ఢీ

● యువకుడికి తీవ్ర గాయాలు



గాయపడ్డ పరశురామ్

మార్కాపురం, జూన్ 11: ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీకొనడంతో ఓ యువకుడికి తీవ్రగాయమైంది. ఈ ఘటన స్థానిక చెరువుకట్టపై మంగళవారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసుల కథనం మేరకు, పొన్నలూరు మండలం పెద్దవెంకటపాలెం గ్రామానికి చెందిన కె.పరశురాం అనే యువకుడు మార్కాపురం పనిమీద వచ్చాడు. ఇక్కడ పనిచూసుకొని సాయంత్రం స్వగ్రామానికి మోటార్ బైక్‌పై బయలుదేరాడు. స్థానిక చెరువుకట్టపైన మలుపు వద్ద గుంత ఉండడంతో తప్పించబోయి ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టాడు. దీంతో తల, చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో యువకుడిని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. తలకు తీవ్రగాయం కావడంతో అక్కడ ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

నీరు, మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన



పొలంలో మట్టి పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, సిబ్బంది

మార్కాపురం రూరల్, జూన్ 11: మండలంలోని వేములకోట గ్రామంలో ఉద్యానవన శాఖ పర్యవేక్షణలో డిజిటల్ గ్రీన్ వారి ఆధ్వర్యంలో రైతులకు నీరు, మట్టి పరీక్షలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ గ్రీన్ జిల్లా కోఆర్డినేటర్ కమలాకర్ మాట్లాడుతూ.. మట్టి పరీక్షలు ఎలా చేయాలి, వాటి వలన కలిగే ఉపయోగాలైన నేలలో ఉదజని సూచిక, స్థూల సూక్ష్మ పోషకాల లభ్యత ఎంతమేర ఉందనే విషయాలు తెలుస్తాయన్నారు. మట్టి పరీక్షల ఆధారంగా వచ్చిన ఫలితాలకు అనుగుణంగా తగు మోతాదులోనే రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగించుకోవాలన్నారు. రైతుల కు పెట్టుబడి తగ్గడమే గాక, మంచి నాణ్యమైన దిగుబడులు వస్తాయని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు, మండలంలోని వీఏఏ శ్రీనివాసులు, ఉద్యానవన అధికారి రమేష్, మండలంలోని వీఏఏలు, వీహెచ్‌ఏలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

ఘనంగా నీలంపాటి లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల



పూజలందుకుంటున్న నీలంపాటి అమ్మవారు

తర్లుపాడు, జూన్ 11: తర్లుపాడులో వెలసిన శ్రీ నీలంపాటి లక్ష్మీ అమ్మవారి 14వ వార్షికోత్సవ తిరునాళ్ల మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఓరుగంటి వెంకట ప్రసాద్‌శర్మ, పవన్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తర్లుపాడు పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి భజన కార్యక్రమం సిరిగిరిపాడు బృందంతో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మంచి నీటి వాల్వ్‌లో వ్యర్థాలు

● పట్టించుకోని పంచాయతీ సిబ్బంది



వాల్వ్‌లో పేరుకుపోయిన వ్యర్థాలు

కంభం, జూన్ 11 : కంభం పంచాయతీ పరిధిలోని పలువీధులకు తాగు నీటిని వదిలే వాల్వ్‌ల గోతుల్లో వ్యర్థాలతో కూడిన మురికినీరు నిలిచి ఉంటోంది. దీంతో ఆ ప్రాంతాల్లో తీవ్ర దుర్గంధం వస్తోంది. వాల్వ్ లోనుంచి నీటిని వదిలే పంచాయతీ సిబ్బంది వాల్వ్ తిప్పినపుడు గుంతల్లో నిలిచి వున్న మురికినీరు పైపుల ద్వారా వెళుతోంది. కలుషితమైన ఈ నీటిని ప్రజలు తాగినా, వినియోగించుకున్నా, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వాల్మీకి నగర్‌లోని ఓ వాల్వ్ గుంతల్లో వ్యర్థాలన్నీ పేరుకుపోయి కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా వాల్వ్ గుంతలను శుభ్రం చేయడంతోపాటు వాల్వ్‌ల నుంచి నీరు లీకు కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

22న ఏరువాక పౌర్ణమిని విజయవంతం చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్), జూన్ 11: ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22న జరగనున్న ఏరువాక పౌర్ణమిని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో మంగళవారం జరిగిన రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి వడ్డె హనుమారెడ్డి అధ్యక్షత వహించారు. రైతులకు ఎకరాకు సాగు సాయం కింద రూ.15వేలు అందించాలని, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు రాయితీపై అందించాలన్నారు. డీజిల్, పెట్రోలును రాయితీపై ఇవ్వాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంపై పనిచేసే కార్యకర్తలకు 16నెలల నుంచి గౌరవవేతనం ఇవ్వలేదన్నారు. తక్షణమే మంజూరు చేయాలని చెప్పారు. రైతు సంఘం గ్రామశాఖల ఏర్పాటు, సభ్యత్వ నమోదును త్వరగా పూర్తి చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బి.రామయ్య, పీవీ.కొండయ్య, జి.బాలిరెడ్డి, లెనిన్, టీవీ.శేషయ్య, జి.ప్రసాద్, అంకయ్య, ఆంజనేయులు, సాంబశివరావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కమలా కళాశాల విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 10: స్థానిక కమలా జూనియర్ కళాశాల విద్యార్థులు ఏపీ ఎంసెట్-2024 ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డి.సుధాకర్ మాట్లాడుతూ.. మెడికల్ విభాగంలో ఎస్.దయానా 4702 ర్యాంకు, ఇంజనీరింగ్ విభాగంలో కందుల శ్రీ గౌతమ్‌రెడ్డి 6982 ర్యాంకు సాధించారని తెలిపారు. వై.ప్రణీత్ 8259, ఎం.ఉమేష్‌చంద్ర 11689, తేజస్విని 15001, డి.ఆయేషా 15704ర్యాంకులు సాధించారన్నారు.

జ్ఞానశ్రీ విద్యార్థుల ప్రతిభ

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 10: స్థానిక జ్ఞానశ్రీ కోచింగ్ అకాడమీ విద్యార్థులు ఎంసెట్‌లో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ.. తమ అకాడమీలో శిక్షణ పొందిన జి.మోహన్ పూర్ణ 404వ ర్యాంకు సాధించారని తెలిపారు. విద్యార్థినిని అభినందించారు.


జననేతలకు శుభాకాంక్షలు
శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారు
శాసనసభ్యులు, అద్దంకి
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారు
శాసనసభ్యులు, ఒంగోలు
ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన NDA కూటమికి
నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న
అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి
ఎన్నికల్లో భారీ విజయం సాధించిన ప్రకాశం జిల్లా
జనహృదయ నేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
డా॥ లలిత్ సాగర్ గారు
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
టీడీపీ దర్శి నియోజకవర్గ నాయకురాలు
మీ...
వీరపనేని వెంకన్నచౌదరి
మండల టీడీపీ నాయకులు, అరవల్లిపాడు, దొనకొండ మండలం


పదవీ ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అధినేతగా ముందుకు సాగి రాష్ట్రంలో కూటమికి అఖండ మెజారిటీ సాధించిపెట్టి
నేడు నాల్గవసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న ప్రియతమ నేత,
స్వర్ణాంధ్ర సృష్టికర్త శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి కూటమి అండగా నిలిచిన
జనసేనాని శ్రీ పవన్‌కళ్యాణ్ గారికి, రాష్ట్ర బీజేపీ రథసారధి శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరీ గారికి,
తాళ్ళూరు మండల తెలుగు తమ్ముళ్ల హార్ధిక శుభాకాంక్షలు...
కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షిస్తూ...
డా॥ గొట్టిపాటి లక్ష్మీ గారు
దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు
తాళ్ళూరు మండల తెలుగు తమ్ముళ్లు, పార్టీ నాయకులు
బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి
మండల టీడీపీ అధ్యక్షులు
తురకపాలెం
తాటికొండ శ్రీనివాసరావు
మండల పరిషత్ అధ్యక్షులు
తాళ్లూరు మండలం
మానం రమేష్‌బాబు
ఒంగోలు పార్లమెంట్
టీడీపీ కార్యనిర్వాహక
కార్యదర్శి, విఠలాపురం
శాగం కొండారెడ్డి
ఒంగోలు పార్లమెంట్
టీడీపీ కార్యనిర్వాహక
కార్యదర్శి, వెలుగువారిపాలెం
వల్లభనేని సుబ్బయ్య
ఒంగోలు పార్లమెంట్
టీడీపీ కార్యనిర్వాహక
కార్యదర్శి, తూర్పుగంగవరం
షేక్ కాలేషావలి
రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్
కార్యదర్శి,
రమణాలవారిపాలెం
గొల్లపూడి వేణుబాబు
రాష్ట్ర తెలుగు యువత
కార్యదర్శి,
కొర్రపాటివారిపాలెం
మేడగం వెంకటేశ్వరరెడ్డి
జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి
లక్కవరం
ఇడమకంటి శ్రీనివాసరెడ్డి
టీడీపీ యువనేత
తాళ్లూరు
పిన్నిక రమేష్‌బాబు
టీడీపీ బీసీ సెల్
సీనియర్‌నేత
నాగంబొట్లవారిపాలెం
కైపు రామకోటిరెడ్డి
టీడీపీ సీనియర్‌నేత
కొత్తపాలెం
చంద్రగిరి గుర్వారెడ్డి
సర్పంచ్, టీడీపీ నేత
తురకపాలెం
కనిశెట్టి రామలక్ష్మయ్య
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు
తూర్పుగంగవరం
కుమ్మిత సుబ్బారెడ్డి
టీడీపీ సీనియర్ నేత
తురకపాలెం
షేక్ మీరామొహిద్దీన్
దర్శి నియోజకవర్గ టీడీపీ
ముస్లీం మైనారిటీ సెల్
అధ్యక్షులు, తూర్పుగంగవరం
కొర్రపాటి రామయ్య
టీడీపీ సీనియర్ నేత
కొర్రపాటివారిపాలెం
రాచకొండ వెంకట్రావు
టీడీపీ సీనియర్ నేత
బెల్లంకొండవారిపాలెం
నుసుం ఆదినారాయణరెడ్డి
టీడీపీ యువ నేత
మాధవరం
చిన్నపురెడ్డి వీరనాగిరెడ్డి
దర్శి నియోజకవర్గ
తెలుగు యువత ఉపాధ్యక్షులు
వెలుగువారిపాలెం
వంగపల్లి నాగేశ్వరరావు
టీడీపీ బీసీ నేత
విఠలాపురం
పుట్టా నరసింహారావు
గ్రామ టీడీపీ అధ్యక్షులు
బెల్లంకొండవారిపాలెం
జొష్టి శ్రీనివాసరావు
టీడీపీ యువ నాయకులు
తూర్పుగంగవరం
గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి
(చందన)
టీడీపీ సీనియర్ నేత,
తూర్పుగంగవరం
శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు
ముఖ్యమంత్రివర్యులు


పీసీపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పీసీపల్లి, జూన్ 11: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ యషిత అన్నారు. పీసీపల్లిలో మంగళవారం మలేరియా నివారణపై వైద్యసిబ్బందితో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా వ్యాధులు వ్యాపించే కాలంలో దోమకాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో నివాస ప్రాంతాలలో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడంతో పాటు కాలువల్లో నీరు నిలబడకుండా ప్రవహించేటట్టు చూసుకోవాలన్నారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేసుకోవడంతో పాటు మూతతో కప్పి ఉంచాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, హెచ్‌వీ రేణుకాదేవి, సీహెచ్‌వో సుజాత, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.


మహమ్మద్ షరీఫ్‌ను కలిసిన మైనార్టీ నాయకులు

పామూరు జూన్ 11: శాసనమండలి మాజీ ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్‌ను పామూరు టీడీపీ శ్రేణులు మంగళవారం అమరావతిలో కలిశారు. ఈసందర్భంగా షరీఫ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థుల విజయంలో మైనార్టీల పాత్ర కీలకమైందన్నారు. చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో మైనార్టీలు టీడీపీకే మద్దతు ఇచ్చారన్నారు. షరీఫ్‌ను కలిసిన వారిలో వరికూటి చిరంజీవి, ఆర్‌ఆర్ రఫీ, ముబీనా మౌలాలి, చిన హజరత్, పత్తు మస్తాన్, ఖాజా రహంతుల్లా ఉన్నారు.

ఉగ్రతోనే కనిగిరి అభివృద్ధి

కనిగిరి, జూన్ 11: కనిగిరి టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర విజయం సాధించాలని ఆయన అభిమాని జైభీం నాయకులు సూరెరాజు 101 టెంకాయల మొక్కును మంగళవారం బ్రహంగారి మఠంలో చెల్లించుకున్నారు. కనిగిరి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సేవాభావం ఉన్న ఉగ్రనరసింహారెడ్డి గెలవాలన్నదే తన ఆకాంక్షగా సూరె రాజు పేర్కొన్నారు. అది నెరవేరటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కనిగిరి నుంచి 170కి.మీటర్లు బైక్‌పై వెళ్ళి మొక్కు చెల్లించుకున్నట్లు తెలిపారు. కనిగిరిలో అన్న కాంటీన్ నిర్వహిస్తూ ఎంతో మంది పేదలకు అన్నదానం చేస్తుండటమే కాకుండా, ఎంతో మందికి కంటి ఆపరేషన్లు చేయించి కంటి చూపునిచ్చారన్నారు. సేవకుడు పాలకుడైతే కనిగిరి అభివృద్ధి చెందుతుం దన్నారు.

పామూరు పాత చెరువుకు జలకళ


పామూరు పాత చెరువులోకి చేరిన వర్షపు నీరు

పామూరు, జూన్ 11: ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు పామూరు పాత చెరువులోకి నీరు చేరడంతో జలకళ సంతరించుకొన్నది. నిన్నమొన్నటి వరకు చుక్కనీరు లేకుండా ఎండిపోయిన పామూరు పాత చెరువులో కొంతమేర వర్షపు నీరు చేరడంతో ఆయకట్టు దారులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. గత ఏడాది డిసెంబరు నెలలో కురిసిన వర్షాలకు చెరువు నిండింది. అయితే, చెరువులో పెరుగుతున్న చేపలను పట్టికొనేందుకు చేపల పెంపకందారులు నీటిని వృథాగా వదిలివేయడంతో చెరువంతా ఖాళీ అయింది. ఎట్టకేలకు జూన్ నెలలో అడపాదడపా కురిసిన వర్షాలకు చెరువులో నీరు చేరింది. మరమ్మతులకు గురైన చెరువు తూములను సత్వరమే మరమ్మతులు చేయించాలని ఆయకట్టుదారులు కోరుతున్నారు.

ఈఏపీసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించిన కనిగిరి విద్యార్థి

కనిగిరి, జూన్ 11: ఏపీఈఏపీసెట్‌లో కనిగిరి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో గాదె వెంకట శివసాయిరామకృష్ణ తేజస్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో 26వ ర్యాంకు సాధించాడు. అలాగే, తెలంగాణ ఈఏపీసెట్‌లో 48వ ర్యాంకు సాధించాడు. జేఈఈ అడ్వాన్స్‌డ్, మెయిన్స్‌లోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి ర్యాంకులు సాధించాడు. ఈసందర్భంగా పలువురు తేజస్‌రెడ్డిని అభినందించారు.

బాబు ప్రమాణస్వీకారానికి తరలివెళ్తున్న కూటమి నాయకులు

దర్శి, జూన్ 11: టీడీపీ కూటమి నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి అ.దికసంఖ్యలో టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివెళుతున్నారు. ముఖ్యమంత్రిగా నాల్గోసారి చంద్రబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తు న్న విషయం తెలిసిందే. ఉపముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్, పలువురు నూత న మంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తుండటంతో కూటమి నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్తున్నారు. దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఇతర ముఖ్యనాయకులు ఇప్పటికే అమరావతి చేరుకున్నారు. నియోజకవర్గం నుంచి వందలాది మంది ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లారు.

మాగుంటకు శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్

పామూరు జూన్ 11: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి పార్లమెంటు అభ్యర్థిగా విజయం సాధించిన మాగుంట శ్రీనివాసులురెడ్డిని పామూరు రెండో ప్రాదేశిక సభ్యుడు ఆకుపాటి వెంకటేష్ మంగళవారం ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రసవత్తరంగా సాగిన ఎన్నికల్లో ప్రజాభిమానంతో విజయం సాధించడం అభినందనీయ మన్నారు.

బాబు ప్రమాణస్వీకారం ప్రత్యక్షప్రసారం

పామూరు జూన్ 11: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం చేయనున్న ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో ప్రత్యక్షప్రసారం చేయనున్నట్లు పంచాయతి అధికారి తెలిపారు. స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ప్రదర్శించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల నాయకలు, వార్డు సభ్యులు, అభిమానులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

పంపిణీకి సిద్ధంగా పచ్చిరొట్ట విత్తనాలు

పీసీపల్లి, జూన్ 11: ప్రభుత్వం రాయితీపై ఇచ్చే పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి జి.వెంకటస్వామి తెలిపారు. అవసరమైన రైతులు వ్యవసాయ సహాయకుల వద్ద తమ పేరును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. జనుములు 10కేజీలు రూ.440, పిల్లిపెసర 8కేజీలు రూ.536 చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు ముందుగానే నగదును చెల్లించాలన్నారు.

మారుతున్న అధికారుల స్వరం

- టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకునే యత్నాలు
- అడ్డగోలుగా వ్యవహరించిన అధికారులను ఉపేక్షించేది లేదంటున్న నేతలు

దర్శి, జూన్ 11: టీడీపీ కూటమి అధికారంలోకి రావటంతో అధికారులు స్వరం మార్చారు. టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు యత్నాలు సాగిస్తున్నారు. కీలక నాయకులకు ముఖ్యులైన వారి వివరాలు కనుక్కొని వారిద్వారా కొంతమంది ఫోన్లు చేయిస్తున్నారు. నిన్న మొన్నటివరకు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించిన పలువురు అధికారులు తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవన్న భయంతో నేరుగా కలిసి ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కౌంటింగ్ రోజువరకు ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులు మెత్తబడి చల్లగా టీడీపీ నాయకుల వద్దకు చేరుకుంటున్నారు.

దర్శి సీఐ షేక్ షమీముల్లా రెండురోజుల క్రితం దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్‌ను కలిసి బొకే అందజేశారు. మరికొందరు అధికారులు కూడా కలిసినట్లు సమాచారం. ఎన్నికల సందర్భంగా వైసీపీ దాడులు చేస్తున్నారని టీడీపీ క్యాడర్ ఆక్రోశించినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదు. గాయాలపాలైన బాధితులపైనే కేసులు పెట్టారు. ఇదేమిటని టీడీపీ నాయకులు అడిగితే మేము ఇంతకంటే ఏమిచేయలేమని ఇక్కడ కాకపోతే మరోక చోటికి వెళ్తామని కొంతమంది పోలీసు అధికారులు సమాధానం చెప్పిన విషయం తెలిసిందే. అడ్డగోలుగా వ్యవహరించిన పోలీసు అధికారులపై అమీతుమీ తేల్చుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఫిర్యాదు చేయాలని టీడీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులు భవిష్యత్తులో జరిగే పరిణామాలను గుర్తించి ఏదోరకంగా మంచి చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ నాయకులు మాత్రం ఎన్నికల సందర్భంగా వారు వ్యవహరించిన తీరను గుర్తుచేసుకొని వైసీపీకి తొత్తులుగా వ్యవహరించిన అధికారులను ఉపేక్షించేది లేదని కఠినంగా ఉన్నారు. అదేవిధంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల పరిషత్ శాఖల్లో కూడా కొంతమంది ఉద్యోగులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో పోలీసులు సూచించిన మేరకు ఫిర్యాదులు చేశారు. ఆ అధికారుల ఫిర్యాదుల మేరకు పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ఇప్పుడు ఆ అధికారులు తమకు ఇబ్బందులు తప్పవని భయపడుతున్నారు. కొంతమంది అధికారులు ఉద్యోగులను బెదిరించి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వైసీపీకి అనుకూలంగా వేయించారు.

జిల్లా పరిషత్ తమ చేతుల్లో ఉందని పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వైసీపీకి వేయకపోతే మీసంగతి చూస్తామని పలువురు ఉద్యోగులను బెదిరించటంతో భవిష్యత్తులో ఇబ్బందులు ఉడాల్సివస్తుందనే భయంతో కొందరు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వైసీపీకి వేశారు. ఉద్యోగులను బెదిరించి పోస్టల్ బ్యాలెట్లు ఎవరెవరు వేయించారనే విషయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. దీంతో ఆ శాఖలకు చెందిన కొందరు ఉద్యోగులు టీడీపీ నాయకులను కలిసి ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సందర్భంగా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులను టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని చెబుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగుల ప్రక్షాళన తప్పదని టీడీపీ కూటమి నాయకులు స్పష్టం చేస్తున్నారు.


డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి బొకే అందజేస్తున్న సీఐ షమీముల్లా

నేడు వంద కేజీల కేక్ కటింగ్

పామూరు జూన్ 11 : ఎన్డీయే కూటమి తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా వంద కేజీల కేక్ కట్ చేస్తున్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక మమ్మిడాడి సెంటర్‌లో వంద కేజీల ప్రత్యేక కేక్‌ను కట్ చేయనున్నట్లు జనసేన మండల అధ్యక్షుడు దరిశి ఏడుకొండలు ఒక ప్రకటనలో తెలిపారు.

క్రమబద్ధీకరణకు నోచుకోని 22ఏ భూములు

- కార్యాలయాల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న రైతులు
- చేతులు మారుతున్న లక్షలాది రూపాయలు
- పైసలిచ్చినా పనికాక ఆందోళనలు చెందుతున్న అన్నదాతలు


దర్శి తహసీల్దార్ కార్యాలయం

దర్శి, జూన్ 11: ఏళ్ల తరబడి 22ఏ లో చేరిన భూముల క్రమబద్ధీకరణ కోసం అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. అడుగు ముందుకు పడక ఏం చేయాలో పాలుపోక అల్లాడుతున్నారు. కొంతమంది రైతులు లక్షలాది రూపాయలు ముడుపులు ఇచ్చి రెవెన్యూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అధికారులకు 22ఏ భూముల వ్యవహారం కల్పవృక్షంగా మారింది. గత ఐదు సంవత్సరాలుగా అనేక మంది రైతులు క్రమబద్ధీకరణ కోసం ముడుపులు చెల్లించినప్పటికీ పనికాలేదు. అదేమంటే ప్రతిపాదనలు పంపించాం.. పైన పెండింగ్‌లో ఉన్నాయని రెవెన్యూ అధికారులు సమాధానం ఇస్తున్నట్లు పలువురు రైతులు తెలిపారు. ఎంతోకాలంగా సాగు చేసుకుంటూ రైతులు సంపూర్ణ హక్కులు కల్గిన పట్టా భూములను కూడా కొందరు రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా 22ఏ జాబితాలో చేర్చారు. రాజంపల్లి, జముకులదిన్నె తదితర గ్రామాల్లో పట్టాలు జారీ చేస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చారు. సంపూర్ణ హక్కులు కల్గిన భూముల కోసం రైతులు క్రమబద్ధీకరణ కోసం నానా అగచాట్లు పడాల్సి వస్తుంది.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రీసర్వే చేసి క్రమబద్ధీకరిస్తామని చెబుతూ వచ్చారు. ఆతర్వాత ప్రత్యేక జీవో వచ్చిందని ఇక వెంటనే పని అవుతుందని నమ్మబలికి అనేకమంది దగ్గర కొందరు రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకున్నారు. మండలంలో సుమారు రెండువేల ఎకరాలకు పైగా పట్టాభూములు 22ఏ లో చేరాయి. కొన్ని భూములు విలువలు విపరీతంగా పెరిగాయి. అవసరాల కోసం రైతులు విక్రయించుకునేందుకు వీలుపడలేదు. అలాంటి భూములను గుర్తించి అధికారులు మరింత డిమాండ్ చేసి తీసుకున్నారు. అడిగినన్ని ముడుపులు చెల్లించినప్పటికీ క్రమబద్ధీకరణకు నోచుకోలేదు. ఐదేళ్లుగా తహసీల్దార్ కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ అనేకమంది రైతులు ఎన్నో పర్యాయాలు తిరిగారు. కొన్ని ఫైళ్ల ప్రతిపాదనలు పంపినా ఉన్నతాధికారులు రిజక్టు చేసి పంపారు. అందులో మర్మమేమిటో అర్థంకావటం లేదు. దీంతో రైతులు భూములను ఎలా క్రమబద్ధీకరించుకోవాలో తెలియక అల్లాడుతున్నారు.

కోర్టుకు వెళ్లిన పలువురు రైతులు

అధికారులు 22ఏ భూముల క్రమబద్ధీకరణ విషయంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో పలువురు రైతులు కోర్టుకు వెళ్లారు. అక్కడ కొన్ని కేసులు నడుస్తున్నాయి.. జముకులదిన్నెకు చెందిన ఒక మిలటరీ రిటైర్డ్ ఉద్యోగి రెవెన్యూ అధికారులు దోబూచులు తట్టుకోలేక నేరుగా హైకోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఆయనను చూసి మరికొందరు కోర్టుకు వెళ్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు తాము బలవుతున్నామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వరకు అదిగో ఇదిగో అని మభ్యపెట్టిన అధికారులు ఆతర్వాత నోటిఫికేషన్ వచ్చిందనే సాకుతో ఆ పనులు ప్రక్కన పెట్టారు. క్రమబద్ధీకరణ కోసం ముడుపులు చెల్లించిన రైతులు ఇక లాభం లేదని తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. కొందరు రైతులు తీవ్రంగా ఒత్తిడి చేయటంతో వారికి కొంతమేర తిరిగి ఇచ్చినట్లు సమాచారం.

నూతన ప్రభుత్వం అధికారంలోకి వస్తే తప్పా ఇక పనులు కావనే ఉద్దేశంతో ముందుగా డబ్బులు రిటర్న్ తీసుకున్న విషయాన్ని తెలుసుకొని మిగిలిన వారు కూడా తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన తర్వాత రైతులు అధికారులపై మరింత ఒత్తిడి పెంచి తాడో పెడో తేల్చుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.


www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI
బుధవారం | 12-6-2024
Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
బాపట్ల


హత్యకు గురైన బాలుడు అమర్నాథ్‌గౌడ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, పక్కన ఎమ్మెల్యే అనగాని తదితరులు (ఫైల్ ఫొటో)

ఆదరణ.. అభిమానం.. ఆహ్వానం

అరాచకంతో వైసీపీ చెలరేగగా.. అభిమానంతో తెలుగుదేశం ఆదరించింది. ఐదేళ్లుగా అధికార పార్టీని ఎదిరించడమే కాకుండా ఎన్నికల సమయంలో వైసీపీ రౌడీమూకలకు ఎదురు నిలిచి కూటమి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన వారిన టీడీపీ మరువలేదు. వైసీపీని ఎదిరించి బాధితులైన వారి సమక్షంలోనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైసీపీ బాధితులకు టీడీపీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. అరాచకాలు.. దాడులు.. దౌర్జన్యాలతో ఐదేళ్లుగా వైసీపీ మూకలు టీడీపీ నాయకులు, శ్రేణులే లక్ష్యంగా చెలరేగగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే క్షణాల్లో ఆయా బాధితులకు అరుదైన గౌరవం దక్కింది. బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అద్భుత ఘట్టాన్ని తిలకించాలని వైసీపీ బాధితులు ఉత్సుకతతో ఉన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అందిన ఆహ్వానాల మేరకు బాధితులు వారివారి గ్రామాల నుంచి కేసరపల్లి బయల్దేరేందుకు మహదానందంగా వారంతా సిద్ధమై ఏర్పాట్లు చేసుకున్నారు.


ఈవీఎంను ధ్వంసం చేస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (ఫైల్)


నంబూరి శేషగిరిరావు


చేర్రెడ్డి మంజుల

- వైసీపీ బాధితులను మరువని టీడీపీ
- నేటి కార్యక్రమానికి వైసీపీ బాధితులే అతిథులు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలువురికి ఆహ్వానాలు
- చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవంలో వారికి అరుదైన గౌరవం
- రాష్ట్రవ్యాప్తంగా 112 మందికి ఆహ్వానం.. వారిలో పల్నాడు నుంచి 89, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరు

బాపట్ల (ఆంధ్రజ్యోతి)/ చీరాల, రేపల్లె, పిడుగురాళ్ల, దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల టౌన్, జూన్ 11: గతంలో ఎన్నడూ జరగని విధంగా.. ఎవరూ చూడని రీతిలో.. ఎక్కడో ఫ్యాక్షన్ తరహా రాజకీయాలను.. వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రమంతటా వ్యాపింపచేసింది. జగన్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే టీడీపీ శ్రేణులే లక్ష్యంగా దాడులతో వైసీపీ మూకలు చెలరేగిపోయాయి. ఐదేళ్ల వారి దాడులు, దౌర్జన్యాలు కొనసాగాయి. ప్రశాంత పల్లెలు అశాంతికి నిలయాలుగా మారాయి. వైసీపీ మూకల దాడుల కారణంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మద్దతుదారులు ఆస్తులతో పాటు పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వైసీపీ దాడులను ప్రోత్సహించారు. బాధితులు నేరుగా రక్షణ కల్పించాలని పోలీస్‌స్టేషన్లకు వెళ్లినా గ్రామాలను వదిలి వెళ్లండి లేదంటే వైసీపీలో చేరండని సలహాతో సరిపెట్టేవారు. ఈ పరిస్థితుల్లో ఎందరో ముఖ్యంగా పల్నాడులో గ్రామాలను వదిలి వెళ్లిపోగా బాపట్ల, గుంటూరు జిల్లాల పరిధిలోని వారు వైసీపీని ఎదిరించి నిలిచారు. గురజాల నియోజకవర్గంలో వైసీపీ హయాంలో ప్రాణాలుకోల్పోయిన కేశావత్ రాజానాయక్, బత్తుల సుబ్బులు, సయ్యద్ జాన్, దోమతోటి విక్రమ్, పురంశెట్టి అంకులు, తమ్మిశెట్టి నీలకంఠబాబు, షేక్ అల్లీసా, బైలడుగు పిచ్చయ్య, మందా యోహాను, ఆసం నాగిరెడ్డి కుటుంబసభ్యులకు ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. గత నెల 13న జరిగిన పోలింగ్ సందర్భంగా మాచర్ల నియోజకవర్గం పాలువాయి గేట్ బూత్‌లో పిన్నెలి రామకృష్ణారెడ్డి ఈవీఎం పగలగొట్టడం అడ్డుకున్న టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిపై దాడి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రెంటాల గ్రామంలో 239వ నంబర్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చోవడానికి వెళ్తున్న చేర్రెడ్డి మంజులపై బజార్లోనే గొడ్డలితో వైసీపీనేతలు దాడిచేసిన ఘటన కూడా సంచలనం సృష్టించింది. అడ్డుకోబోయిన మాజీ సర్పంచ్ భర్త కోటిరెడ్డిలతో పాటు పలువురిపై దాడికి పాల్పడ్డారు. టీడీపీ అభ్యర్థి బ్రహ్మ రెడ్డిపై కూడా దాడి చేశారు. వైసీపీ మూకల నుంచి సోదరికి అండగా నిలవబోయి బాపట్ల జిల్లా చెరుకుపల్లికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్ గౌడ్ వైసీపీ మూకల చేతిలో అతి కిరాతకంగా హత్యకు గురయ్యాడు. ఇలాంటి బాధితుల పక్షాన టీడీపీ ఉంది. వారికి న్యాయం చేసేలా ఎన్నో ప్రయాత్నాలు చేసింది. టీడీపీ వర్గీయులే కాకుండా అమాయకులు కూడా వైసీపీ బాధితులుగా ఉన్నారు. పచ్చజెండా కోసం ప్రాణం పెట్టిన వారిని మరవకుండా అధికారం చేపట్టే మధుర క్షణాలను వారి సమక్షంలోనే నిర్వహించాలని టీడీపీ అధినేత నిర్ణయించారు. టీడీపీ శ్రేణుల బలిదానం, వారి త్యాగాలతో రాష్ట్రంలో మళ్లీ పచ్చజెండా రెపరెపలాడుతోంది. చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి వైసీపీ బాధితులు ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ బాధితులు 112 మందిని గుర్తించి వారందరికీ టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఆహ్వానాలు పంపారు. వీరిలో పల్నాడు జిల్లా నుంచి 89 మంది, బాపట్ల జిల్లా నుంచి ఇద్దరు ఉన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి గురజాల నియోజకవర్గం నుంచి 11 మంది వైసీపీ బాధిత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఆహ్వానాలు అందాయి. వారి అభిప్రాయాలు..

గాయపడ్డాం.. గెలిచాం.. అదే ఆనందం

వైసీపీ పాలనలో ఇబ్బంది పడ్డాం. అనేక అవాంతరాలు ఎదుర్కొన్నాం. పార్టీని గెలిపించుకోవడానికి, శ్రేణులను కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడ్డాం. చివరకు మే 13న పోలింగ్ రోజు వైసీపీ మూకలదాడిలో దారుణంగా గాయపడ్డాం. అయినా టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం బూత్‌ల వద్ద అలానే ఉన్నాం. అంతిమంగా విజయం సాధించాం. అదే మాకు సంతోషం. గాయాలు మానతాయి. కానీ మనసుకు తగిలిన గాయం మాత్రం అంత తొందరగా మానదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం కోసం ఎదురుచూశాం. పార్టీ కోసం గాయపడిన మాకు ప్రత్యేక ఆహ్వానం రావడం ఆనందంగా ఉంది.. చంద్రబాబు అనే నేను.. అంటూ అధినేత చేసే ప్రమాణాన్ని విని ఆనందించేందుకు ఎదురుచూస్తున్నామని వైసీపీ బాధితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కవ్వించి.. దాడులకు తెగబడ్డారు



అందరూ ఐకమత్యంగా ఉండి చీరాల కూటమి అభ్యర్థి కొండయ్యను గెలిపించుకుందామనుకున్నాం. పోలింగ్ రోజు వైసీపీ మూకలు కొందరు గ్రామానికి వచ్చి కవ్వింపు చర్యలకు పాల్పడుతూ దాడులకు తెగబడ్డారు. పలువురికి గాయాలయ్యాయి. అయినా నేను గాయాలకు కట్టుకట్టుకుని బూత్‌లో పోలింగ్‌కు వచ్చిన వారికి మనోధైర్యం చెప్తూ ఓటింగ్‌ను కొనసాగించా. పోలింగ్ అనంతరం ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందా. ఆ గాయాల్ని మరిచేలా చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం అందడం ఆనందంగా ఉంది.

- నక్కల పాండు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు, గవినివారిపాలెం, చీరాల మండలం

గర్వంగా ఉంది



సోదరుడ్ని కోల్పోయి కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న చంద్రబాబు బుధవారం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి మా కుటుంబాన్ని ఆహ్వానించడం గర్వంగా ఉంది. ఐదేళ్లలో వైసీపీ అవినీతి అరాచకాలతో రాజ్యమేలింది. సోదరినైన తనను వేధిస్తుండటాన్ని సహించలేక పోవడమే నా సోదరుడ్ని పెట్రోలు పోసి తగలబెట్టారు. గతేడాది జూన్ 16న జరిగిన ఈ దారుణ ఘటనపై టీడీపీ సహా పౌర సంఘాలు మొదలు ప్రతిఒక్కరూ స్పందించి మా కటుంబానికి న్యాయం చేయాలని నినదించినా అప్పటి సీఎం జగన్‌ను స్పందించలేదు. జూన్ 19న చంద్రబాబు మా కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆహ్వానం అందింది.

- అమర్‌నాథ్‌గౌడ్ సోదరి హేమశ్రీ

టీడీపీకి అండగా ఉన్నాడని గొంతు కోశారు



పాతికేళ్లుగా టీడీపీకి, యరపతినేని శ్రీనివాసరావుకు అండగా ఉంటున్నాడనే అక్కసుతోనే పురంశెట్టి అంకులును కర్కశత్వంగా గొంతు కోశారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా మా కుటుంబం పెదగార్లపాడు గ్రామానికి ఎంతో సేవ చేయడం వైసీపీ నేతలకు నచ్చలేదు. చంపిన వారి పేర్లు ఫిర్యాదులో పేర్కొన్నా వైసీపీ నేతలు కొందరు పోలీసుల అండతో కేసును నిర్వీర్యం చేశారు.

- పురంశెట్టి పున్నమ్మ, పెదగార్లపాడు

కూలీ డబ్బులడిగితే చంపేశారు



వడ్డెర కుటుంబాలకు క్వారీలలో పనే జీవనాధారం. చేసిన పనికి కూలీ డబ్బులు అడిగిన పాపానికి పేగులు బయటకు వచ్చేలా నీలకంఠబాబును పొడిచి పొడిచి చంపారు. నీలకంఠబాబుకు చిన్నతనంలోనే తల్లిదండ్రి చనిపోగా పెంచి పెద్దచేశాను. కొందరు వైసీపీ నేతల దుర్మార్గపు పనికి చేతికందొచ్చిన కొడుకును పోగొట్టుకున్నా. ఇప్పుడెన్నో అవస్థలు పడుతున్నా.

- మల్లెబోయిన అంజమ్మ, నడికూడి

చనిపోయానని వదిలేశారు



1990 నుంచి టీడీపీ కార్యకర్తను. ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారు. నాపై కేసులు ఉండడంతో మా నాన్న వలంటరీ రిటైర్‌మెంట్ ఉద్యోగం రాకుండా పోయింది. అయినా టీడీపీని వీడకుండా ఈ ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి కోసం పని చేశాం. పోలింగ్ రోజున పీడబ్ల్యూడీ కాలనీలో టీడీపీ నేత యెనుముల కేశవరెడ్డి ఇంటి వద్ద ఉండగా పిన్నెల్లి సోదరుడు రౌడీ గ్యాంగుతో వచ్చి వాహనంతో నన్ను తొక్కించారు. రోడ్డుపై పడిపోగా మారణాయుధాలతో దాడి చేశారు. ఈ దాడిలో కాళ్లు, చేతులు పూర్తిగా విరిగిపోయాయి. గొడ్డలితో తలపై నరికారు. చనిపోయాను అనుకొని వదిలేశారు. ప్రస్తుతం మంచానికే పరిమితమయ్యాను. కూటమి అధికారంలోకి రావడం, బ్రహ్మారెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం సంతోషాన్ని కలిగించింది.

- ఆదూరి అలైక్యరావు, మాచర్ల మండలం, కంభంపాడు

ప్రమాణ స్వీకారోత్సాహం

- ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా సంబరాలకు ఏర్పాట్లు
- నియోజకవర్గ కేంద్రాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్ల ఏర్పాటు
- విద్యుత్ దీపాల వెలుగులతో ముస్తాబైన ప్రభుత్వ భవనాలు
- చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లనున్న కూటమి శ్రేణులు

గుంటూరు, బాపట్ల, జూన్ 11(ఆంధ్రజ్యోతి): చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం.. ఉమ్మడి గుంటూరు జిల్లా అంతటా సామాన్య ప్రజల నుంచి కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివెత్తుతున్నాయి. జూన్ 4న టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి అఖండ విజయాన్ని సొంతం చేసుకున్నది మొదలు చంద్రబాబు ఎప్పుడు ప్రమాణ స్వీకారం చేస్తారా అని అటు ఆయా పార్టీల శ్రేణులు, ఇటు సాధారణ ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని కేసరపల్లి ఐటీ పార్కులో ప్రమాణ స్వీకారం జరుగుతున్నా జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో ప్రజలు సంబరాలకు సిద్ధమయ్యారు. ఐదేళ్ల నిరంకుశ పాలనతో విసిగిపోయిన ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించేందుకు పెద్దసంఖ్యలో తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అయితే మోదీ, అమిత్‌షా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్‌డీఏ అధినేతలతో పాటు వివిధ దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానుండటంతో భద్రతా చర్యల్లో భాగంగా పాసులు ఉన్న వారినే అనుమతించనున్నారు. ప్రమాణ స్వీకారోత్సవ పండుగకు వెళ్లాలని ఉబలాటపడుతున్న వారు నిరుత్సాహానికి గురయ్యారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవాన్ని తిలకించేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పండగ వాతావరణం ప్రతిబింబించేలా జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ శాఖల కార్యాలయాలు కాంతులీనుతున్నాయి. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లిలోని ఐటి పార్క్ సమీపంలో జరిగే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలందరూ చూసేందుకు వీలుగా జిల్లాలోని ముఖ్య కూడళ్లు, పురపాలక సంఘాలలోని ముఖ్య కూడళ్ళు, కళ్యాణ మండపాలలో ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. వైసీపీ పాలనలోని చీకటి రోజులను అధిగమించి అధికారాన్ని అందుకున్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రత్యేకించి పల్నాడు ప్రాంతంలోని ఆయా పార్టీ శ్రేణులు, పీడితులైన సాధారణ ప్రజలు చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని తమ ప్రమాణ స్వీకారంలా భావిస్తూ ఉబ్బి తబ్బిబ్బై పోతున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని విధాల చితికిపోయిన ప్రతి ఒక్క వర్గం చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే అద్భుత ఘడియలకోసం ఎదురుచూస్తోంది. ఇక నుంచి తమకు మంచిరోజులు రానున్నాయని తమకు న్యాయం జరుగుతుందనేది వారి ఆశ.


విద్యుత్ వెలుగుల్లో బాపట్లలో ఎంపీడీవో, తహసీల్దారు కార్యాలయాలు


విద్యుత్ కాంతులీనుతున్న గుంటూరు కలెక్టరేట్

ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల ఆక్రమణ
- ఎన్నికలవేళ వైసీపీ నేతల కనుసన్నల్లో కబ్జాలు
- మరికొన్ని చోట్ల ఆక్రమించి అమ్మకాలు

2 లో..

మోకాళ్లపై శింగరకొండ మెట్లు ఎక్కిన వృద్ధుడు
- టీడీపీ విజయంతో తీర్చుకున్న మొక్కు

ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల ఆక్రమణ





శింగరకొండపాలెం సమీపంలో అద్దంకి కొండపై వైసీపీ నాయకుల కనుసన్నల్లో ఆక్రమించి కట్టిన నిర్మాణాలు.. పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో మునిసిపాలిటీకి కేటాయించిన స్థలంలో హడావుడిగా నిర్మించిన ఇళ్లు.. ఊరచెరువులో వైసీపీ నేతలు ఆక్రమించి అమ్మకాలు చేసిన భూమి, కొనుగోలు చేసిన స్థలాల్లో తాత్కాలిక కట్టడాలు

- ఎన్నికల వేళ వైసీపీ నేతల కనుసన్నల్లో కబ్జాలు
- మరికొన్ని చోట్ల ఆక్రమించి అమ్మకాలు
- ఇకనైనా అధికారులు కళ్లు తెరిచేనా

అద్దంకి, జూన్ 11 : అధికారులు ఎన్నికల హడావుడిలో ఉండటంతో వైసీపీ నేతల కనుసన్ననలో అద్దంకిలో ఆక్రమణల పర్వం కొనసాగింది. పట్టణంలో పలు చోట్ల ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి. ఎన్నికల హడావుడి మొత్తం ముగిసినందున అధికారులు కళ్లు తెరిచి ఆక్రమణల తొలగింపుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తే తాత్కాలిక కట్టడాల స్థానంలో శాశ్వత నిర్మాణాలు చేపట్టడంతో పాటు మిగిలిన ప్రాంతం కూడా ఆక్రమణదారులపరం అయ్యే అవకాశం ఉంది. అద్దంకిలో స్థలాల ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ భూములు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ క్రమంలో ఎన్నికల సమయంలో వైసీపీకి అనుకూలంగా ఓటింగ్ చేయించేందుకు శింగరకొండపాలెంకు చెందిన వైసీపీ నేత పేదలకు ఇళ్ల స్థలాల పేరిట అద్దంకి కొండ వద్ద సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని హడావుడిగా చదును చేయించారు. అప్పటికప్పుడే ప్లాట్లు వేసి ఇళ్ల వేసుకోమని చెప్పారు. దీంతో పలువురు పరుగులు తీసి తాత్కాలిక నిర్మాణాలు కూడా చేశారు. రెవెన్యూ సిబ్బంది పలుసార్లు వారించినా ఆక్రమణలు మాత్రం ఆగలేదు. అదే సమయంలో శింగరకొండ రోడ్డులో ఆటోనగర్‌కు సమీపంలో రెండు వైపులా ప్రభుత్వ భూమి ఖాళీగా ఉంది. ఇదే అదనుగా సమీప స్థలాల యజమానులు, వైసీపీ మహిళా నేత కుమ్మక్కై ఆక్రమించి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఆటోనగర్ సమీపంలోనే మున్సిపాలిటీ అవసరాల కోసం కేటాయించిన భూమిలో కూడా ఆక్రమణదారులు నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే ఊర చెరువులో స్థానిక వైసీపీ నేత కనుసన్ననలో సుమారు రెండు ఎకరాల భూమి ఆక్రమించి అమ్మకాలు జరిగినట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ముందస్తుగానే ఊర చెరువు అభివృద్ధికి నిధులు మంజూరై పనులు చేసే సమయంలోనే ఆక్రమిత స్థలం వదిలి మట్టి కట్ట ఏర్పాటు చేయించడం కూడా జరిగింది. అవకాశం కోసం వేసి ఉన్న సదరు నేత ఎన్నికల సమయంలో ప్లాట్ల అమ్మకాలు చేపట్టారు. సదరు ప్లాట్లలో కొందరు తాత్కాలిక నిర్మాణాలు కూడా చేపట్టారు. ఇలా మరి కొన్ని చోట్ల కూడా ప్రభుత్వ భూములు యథేశ్చగా ఆక్రమణలు జరిగాయి. రెవెన్యూ సిబ్బంది వారించినప్పటికీ ఆ తదుపరి యథావిధిగా అక్రమణదారులు తమ పని తమదే అన్నట్లు తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. ఎన్నికల విధులు ముగిసినందున ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అధికారులు మాత్రం ఎన్నికల విధుల కోసమే తాము వచ్చినట్లు ఆక్రమణల గురించి ఫిర్యాదులు అందినా స్పందించడం లేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.

ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ క్రమణలు తొలగించి ప్రభుత్వ భూమి ని సంరక్షించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ క్రమణల తొలగింపు చేస్తారా లేక కొద్దిరోజులు ఎదో విధంగా కళ్లు మూసుకొని బదిలీలలో వెళ్లి పోతారో వేచి చూడాల్సి ఉంది.

నేడు సీఎంగా బాబు ప్రమాణస్వీకారోత్సవం

ప్రత్యక్ష ప్రసారానికి భారీ ఏర్పాట్లు

చీరాలటౌన్, జూన్ 11 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఆ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారానికి చీరాల ఎస్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ప్రాంగణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో డిజిటల్ స్క్రీన్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగానే భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. వీక్షణకు మునిసిపల్ పరిధిలోని పాలకులు, వార్డు నాయకులు, సచివాలయాల సిబ్బందికి ఆహ్వానం అందించారు. మంగళవారం జిల్లా సివిల్ సప్లై అధికారి విలియమ్స్, తహసీల్దార్ నాసరయ్య, కమిషనర్ చక్రవర్తి, డీఈ ఏసయ్య పర్యవేక్షించారు.

అద్దంకి : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించేందుకు మునిసిపల్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ సత్యనారాయణ తెలిపారు.

తప్పిపోయిన బాలుడు అప్పగింత

ఈపూరుపాలెం(చీరాలటౌన్), జూన్ 11 : తిరునాళ్లలో తప్పిపోయిన బాలుడిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. మంగళవారం చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెం పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్లకు కర్లపాలెం మండలం సమ్మిటివారిపాలెంకు చెందిన ఏడుకొండలురెడ్డి కుటుంబ సభ్యులతో మొక్కు చెల్లించుకునేందుకు వచ్చారు. మూడేళ్ల కుమారుడు అజయ్ రామిరెడ్డి తిరునాళ్లలో తప్పిపోయాడు. దీంతో వారు అవుట్‌పోస్ట్ పోలీసులకు సమాచారమిచ్చారు. రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐ శివకుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది గాలించి కుటుంబ సభ్యులకు బాలుడిని అప్పగించారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

పొలిమేర ఆంజనేయస్వామి గుడికి పాదయాత్ర

- చంద్రబాబు సీఎంగా, ఎమ్మెల్యేగా ఏలూరి హ్యాట్రిక్ విజయం
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, శ్రేణుల భారీ ర్యాలీ



పాదయాత్రలో పాల్గొన్న పోతినవారిపాలెం మహిళలు

ఇంకొల్లు, జూన్ 11 : కూటమి విజయం, చంద్రబాబు సీఎంగా, ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ గెలుపుతో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పోతినవారిపాలెం నుంచి గ్రామ ప్రజలు ఇంకొల్లు మండలంలోని పావులూరు పొలిమేర ఆంజనేయస్వామి గుడి వరకు పాదయాత్ర నిర్వహించారు. పోతినవారిపాలెం నుంచి కొనసాగిన ఈ పాదయాత్రకు దగ్గుబాడు, నాయుడువారిపాలెం టీడీపీ నాయకులు మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. ఇంకొల్లులో పర్చూరు రోడ్డులోని వైజంక్షన్ నుంచి స్థూపం సెంటర్, జండాజెట్టు మీదగా పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాగులచెరువుకట్ట వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రకు మండలంలోని టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో పోతినవారిపాలెం, నాయుడువారిపాలెం గ్రామాల రైతులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని జై చంద్రబాబు, జై ఏలూరి అంటూ నినాదాలు చేశారు. సుమారు 30కి పైగా ట్రాక్టర్లతో రైతులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో అభిమానులు పాదయాత్రలో పాల్గొన్నారు. పోతివారిపాలెం సర్పంచ్ పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించగా, ఆ గ్రామాల నాయకులు పోతిన వెంకట్రావు, మస్తాన్‌రావు, పేర్ని నవీన్, వెంకటేశ్వర్లు, వెం పరాల నాగేశ్వరరావు, ధర్మ, సు రేంద్ర, పొన్నం వెంకట్రావు, చండి రాము, బాపనయ్య, బ లరాం, నాయుడు సుబ్బారావు, ముర కొండ శ్రీను, శ్రీను, గోరం ట్ల రమాదేవి పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం కావాలని

మార్టూరు, జూన్ 11 : రాష్ట్ర ముఖ్య మం త్రిగా చంద్రబాబు కావాలని, పర్చూరు ఎమ్మె ల్యేగా ఏలూరి విజయం సాధించాలని మార్టూరులోని విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ కే కోటేశ్వరరావు ఆంజనేయస్వామికి మొక్కుకున్నారు. దాంతో మంగళవారం కోటేశ్వరరావు దంపతులు బొప్పూడి ఆంజనేయస్వామి గుడికి వెళ్లి ధ్వజ స్తంభం వద్ద 110 కొబ్బరి కాయలను కొట్టి తమ మొక్కు తీర్చుకున్నారు. కార్యక్రమంలో జంపని శ్రీను, కంభంపాటి శ్రీనివాసరావు ఉన్నారు.



పాదయాత్రకు సిద్ధమైన శ్రేణులు

పావులూరి ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్ర

కారంచేడు(పర్చూరు), జూన్ 11 : కారంచేడు మండలం పోతినివారిపాలెం, దుగ్గుబాడు గ్రామాలకు చెందిన టీడీపీ కూటమి నేతలు పావులూరి ఆంజనేయస్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్లి మంగళవారం మొక్కులు తీర్చుకున్నారు. ఇరు గ్రామాల నుండి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ఏలూరిపై అభిమానం చాటుకున్నారు. అనంతరం ఆలయంలో శ్రీ అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతిన శ్రీనివాసరావు, పోతిన మస్తానరావు, గోరంట్ల ధర్మ, వెంకట్రావు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ల




ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ .. భారీ విద్యుత్ ప్రభ

చినగంజాం, జూన్ 11 : కడవకుదురు, సోపిరాల గ్రామాల్లో ఉన్న పోలేరమ్మ అమ్మవార్ల తిరునాళ్ల మంగళవారం వైభవంగా నిర్వహించారు. తిరునాళ్లను పురస్కరించుకుని ఆలయాల పూజార్లు అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేష పూ జలు జరిపి, మొక్కుబడులు తీర్చుకున్నారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగం చేశారు. ఉదయం, సాయంత్రం గ్రామంలోని మహిళలు పోతురాజు విగ్రహం వద్ద పూజలు నిర్వహించి సద్ది, వడపప్పు, పా నకం, పసుపు నీళ్ల బిందెలను తీసుకుని మేళతాళలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. సాయంత్రం పోలేరమ్మ అమ్మవారి ప్రభను టైరు బండిపై అలంకరించి, కడవకుదురు గ్రామంలోని పురవీధుల గుండా బాణా సంచా, మేళతాళాలు, కనకతప్పెట్లు, యువకుల నృత్యాల నడుమ ఊరేగింపుగా గుడి వద్దకు చేర్చారు. ఆలయాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభల వద్ద ని ర్వహించిన సత్యహర్చింద్ర నాటకం, కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆలరించాయి. ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. సోపిరాల, కడవకుదురు గ్రామాల్లోని ఆలయాల ప్రాంగణాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సోపిరాల గ్రామంలో పల్లపోలు వంశీయలు, గ్రామ పెద్దలు, కడవకుదురు గ్రామంలో గ్రామ కాపులు ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బాబు ప్రమాణ స్వీకారానికి తరలనున్న శ్రేణులు

చీరాల, జూన్ 11 : టీడీపీ అధినేత నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్ర మాణ స్వీకారం చేపట్టనున్న సందర్భంగా చీరాల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు తరలి వెళ్తున్నారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా 150 పాసులు అందజేశారు. అందులో 20 వీవీఐపీ, 130 వీఐపీ పాసులు కేటాయించారు. పాసులతో సంబంధం లేకుండా పెద్ద సంఖ్యలో శ్రేణులు కార్యక్రమానికి హాజరు కానున్నట్లు ఆయా పార్టీల ప్రతినిధులు చెప్తున్నారు. అందుకు సంబంధించి ఎవరికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.



మెట్లపై మోకాళ్లతో ఎక్కుతున్న కాంతయ్య, టీడీపీ నేతలు

మోకాళ్లపై శింగరకొండ మెట్లు ఎక్కిన వృద్ధుడు

టీడీపీ విజయంతో తీర్చుకున్న మొక్కు

అద్దంకి, జూన్ 11 : టీడీపీ అధికారంలోకి రావడం, అద్దంకి నియోజకవర్గం నుంచి మరోసారి గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించడంతో అద్దంకి పట్టణం నర్రావారిపాలెంకు చెందిన టీడీపీ నేత నర్రా కాంతయ్య మంగళవారం శింగరకొండలో కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్లపై ఎక్కి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని మొక్కు తీర్చుకున్నారు. 67 సంవత్సరాల వయస్సులో కాంతయ్య మోకాళ్లపై ఎక్కడం ఆశ్చర్యానికి గురిచేసింది. లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఛైర్మన్ నర్రావుల కొండలు, టీడీపీ అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, కుందారపు రామారావు, మాదాల రామాంజనేయులు, నర్రా శ్రీనివాసరావు, గుంజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అమ్మ ఆశ్రమానికి యువకుల దాతృత్వం

మార్టూరు, జూన్ 11 : అమ్మ ఆశ్రమానికి బల్లికురవ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం రూ.12 వేల విలువచేసే నిత్యావసర సరుకులను అందచేశారు. 5 బియ్యం బస్తాలు, 2 వంటనూనె డబ్బాలు, సరుకులు, సబ్బులును అధ్యక్షుడు గుం టుపల్లి చందుకు అందచేశారు. ఆశ్రమానికి యువకులు గుడిపాటి గంగా ధూళిపాళ్ల సాయి, గొట్టిపాటి సుధీర్, గొట్టిపాటి వినోద్, పావులూరి శ్రీనాథ్, నాగార్జున విరాళంగా సరుకులను అందచేశారు.

వాహనం ఢీకొని 3 గేదెలు మృతి

ఇంకొల్లు, జూన్ 11 : ఇంకొల్లు నుంచి కడవకుదురు ఆర్అండ్‌బీ రహదారిలో భీమవరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మూడు గేదెలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కారంచేడు మండలం కేశవరప్పాడుకు చెందిన వలేరు సుబ్బారావుకు చెందిన 3 గేదెలను రోజుమాదిరిగా మేతకు విడిచిపెట్టారు. సాయంత్రం వరకు తిరిగి రాలేదని విచారణ చేయగా భీమవరం సమీపంలో వాహనం ఢీకొన్నట్లు సమాచారం తెలిసిందన్నారు. గుర్తుతెలియని బస్సు ఢీకొని మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయని సమీపంలో వారు చెప్పినట్లు బాధితుడు సుబ్బారావు తెలిపారు. కుటుంబ జీవనాధారమైన మూడు గేదెలు ఒక్కసారిగా చనిపోవడంతో సుబ్బారావు లబోదిబోమన్నారు. వీటి విలువ సుమారు రూ.2.5లక్షలు ఉంటాయన్నారు. ఇంకొల్లు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలాన్ని ఎస్ఐ మల్లికార్జునరావు పరిశీలించి వివరాలు సేకరించారు. తమకు న్యాయం చేయాలని బాధితుడు విన్నవించారు.

యువకుడికి గాయాలు

అద్దంకి, జూన్ 11 : అసంపూర్తిగా ఉన్న నామ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్ వద్ద స్కూటీ అదుపుతప్పి పడి గుర్తుతెలియని యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గుర్తు తెలియని యువకుడు మంగళవారం రాత్రి అద్దంకి వైపు నుంచి నామ్ రోడ్డులో స్కూటీపై వెళ్తుండగా గోపాలపురం వద్ద అసంపూర్తిగా ఉన్న నామ్ రోడ్డులో స్పీడ్ బ్రేకర్‌ను గుర్తించలేక ప్రమాదానికి గురైనట్లు తెలుస్తుంది. రోడ్డుపై పడ్డ యువకుడుకి తీవ్రగాయాలు కావడంతో 108లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించనున్నట్లు 108 సిబ్బంది తెలిపారు.

కార్యాలయాలకు విద్యుత్ శోభ



అద్దంకి మునిసిపల్ కార్యాలయం



అద్దంకి మునిసిపల్ కార్యాలయం



కళకళలాడుతున్న మార్టూరు గ్రామపంచాయతీ

అద్దంకి, జూన్ 11 : టీ డీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి సీఎంగా చంద్ర బాబు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో అద్దంకిలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మునిసిపల్, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అద్దంకి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ కార్యాలయం ఆడిటోరియం, మండల పరిధిలోని ప్రజల కోసం నాగులపాడు రోడ్డు లో ఉన్న కామేపల్లి కల్యాణ మండపంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు.

పర్చూరు : చంద్రబాబు ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ కార్యాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. పర్చూరులోని వ్యవసాయశాఖ, ఎంపీడీవో, రెవెన్యూ, పంచాయతీ, వెలుగు కార్యాలయాలను అధికారులు ముస్తాబు చేయించారు.

మార్టూరు : సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ, నాగరాజుపల్లి సచివాలయం, డేగరమూడి గ్రామ పంచాయతీ తదితర గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాలను సుందరంగా అలంకరించారు.

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల



తోటవారిపాలెం (చీరాలటౌన్), జూన్ 11 : చీరాల మండల పరిధిలోని తోటవారిపాలెంలో వేంచేసిఉన్న శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో 55వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా తిరునాళ్ల మహోత్సవంను నిర్వహించారు. ఈక్రమంలో వేలాదిగా భక్తులు తరలివచ్చి మొక్కు బడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా కమిటి ప్రతినిధులు సత్య హరిశ్చంద్ర నాటిక ప్రదర్శించారు. అంతేకాకుండా శిడిమాను మహోత్సవ ఊరేగింపు అందరిని అలంకరించింది. అలాగే 85 అడుగుల విద్యుత్ ప్రభలతో వేడుకలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని ప్రత్యేక పూజల్లో హాజరయ్యారు.

గర్భిణులకు సకాలంలో సేవలందించాలి

జిల్లా వైద్యాధికారి విజయమ్మ

ఇంకొల్లు, జూన్ 11 : ఇంకొల్లు ప్రాంతంలో గర్భిణిణీలను గుర్తించి వారికి సకాలంలో సేవలను అందించాలని సంబంధిత అధికారులకు జిల్లా వైద్యాధికారి విజయమ్మ సూచించారు. మంగళవారం ఇంకొల్లులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు గర్భిణులు, అర్హులైన దంపతులు, చిన్నపిల్లల టీకాల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, అవసరమైన సేవలు సకాలంలో అందించాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో సమీక్షలో జిల్లా వైద్యాధికారి విజయమ్మ

రంగుమారిన చిక్కి



వైసీపీ హయాంలో జగన్ బొమ్మతో ఇచ్చేవి.. తాజాగా ఏపీ లోగోతో పంపిణీ

ఒంగోలు(విద్య), జూన్ 11 : పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం(గోరుముద్ద)లో అందిస్తున్న చిక్కి పైకవరు రంగు మార్చుకుంది. ప్రచార పిచ్చికి పరాకాష్టగా ఇప్పటివరకు విద్యార్థులకు వైసీపీ జెండా రంగు, జగన్ బొమ్మతో ఉన్న కలర్లలో చిక్కిలను అందించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో వారంలోపే చిక్కిల కవర్ రంగుమార్చారు. ప్రస్తుతం సరఫరా చేస్తున్న కవర్‌పై రాష్ట్రప్రభుత్వ చిహ్నాం ముద్రించి ఇస్తున్నారు కొత్తకవరుతో ఉన్న చిక్కిలు ప్రస్తుతం పాఠశాలలకు చేరాయి.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు



రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారి ధనరాజు

చిన గంజాం, జూన్ 11 : లైసెన్స్ పొందని కంపెనీల విత్తనాలు రైతులకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్నల్ స్క్వాడ్, అద్దంకి ఏడీఏ కే.ధనరాజు హెచ్చరించారు. మండలంలోని కడవకుదురు, గొనసపూడి, పెదగంజాం గ్రామాల్లోని పలు విత్తన దుకాణాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ విత్తనాలు విక్రయించే దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా కొనుగోలు రసీదు ఇవ్వాలని అన్నారు. లైసెన్స్ పొందిన విత్తన కంపెనీలకు చెందిన విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. తమ ఇష్టానుసారముగా వ్యవహరించి నకలి విత్తనాలు విక్రయిస్తే, రైతుల నుంచి ఏమైనా ఫిర్యాదులు వచ్చినట్లయితే అట్టి దుకాణాల లైసెన్స్‌లను రద్దు చేయడమే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణాల స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఎప్పటికప్పుడు రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. సంబంధిత మండల వ్యవసాయ అధికారి ద్వారా సర్టిఫై చేయించుకోవాలని సూచించారు. రైతులకు తమ సహాయ సహకారాలు అందించి అధిక దిగుబడులు సాధించేలా సహకరించాని దుకాణ యజమానులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కే.భాస్కరరావు, ఆయా గ్రామాల దుకాణాదారులు పాల్గొన్నారు.

సత్తా చాటిన కడవకుదురు ఎడ్లు



ప్రథమ విజేతకు నగదు బహుమతిని అందజేస్తున్న కమిటీ సభ్యులు

చినగంజాం, జూన్ 11 : మండలంలోని సో పిరాల గ్రామంలో పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా నిర్వహించిన నాటుబండి పోలురాధ బలప్రదర్శనలో కడవకుదురు ఎడ్లు సత్తా చాటి, ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. మండల స్థాయి నాటు బండి పోలు రాధ ఎడ్ల పందెములలో విజేతలైన ఎడ్ల యజమానులకు నిర్వహణ కమిటీ సభ్యులు మంగళవారం నగదు బహుమతులను అందజేశారు. పోటీలలో కడవకుదురు గ్రామ పంచాయతీ ప రిధిలోని పాతపాడు గ్రామానికి చెందిన కొక్కు పెద్దరెడ్డి ఎడ్ల జత నిర్ణీత పది నిమిషాల వ్యవధిలో 2690.8 అడుగుల దూరం లాగి మొ దటి బహుమతి రూ20,116.00, పెదగంజాం గ్రామానికి చెందిన గోగినేని ఆశోక్ ఎడ్ల జత 2650 అడుగులు దూరంలాగి రెండవ బహుమతి రూ.18,116.00, సోపిరాలకు చెందిన ముంగర అప్పారావు ఎడ్ల జత 2570అడుగులు లాగి మూడో బహుమతిగా రూ.15,116.00, సోపిరాలకు చెందిన చెరుకూరి భాస్కరరావు ఎడ్లు 2402 అడుగుల దూరం లాగి నాలుగవ బహుమతి రూ12,116.00, రాజుబంగారుపాలెం గ్రా మానికి చెందిన కొణసం సుబ్బారెడ్డి ఎడ్ల జత 2400 అడుగుల దూరం లాగి ఐదవ బహుమ తి రూ.10,116లు, సోపిరాలకు చెందిన గోగన రామకోటేశ్వర రావు ఎడ్ల జత 2380 అడుగుల దూరం లాగి బెస్ట్ బహుమతిని అందుకున్నారు. న్యాయ నిర్ణేత గా తంగేడి హుసన్ వ్యవహరించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు టీ.జయరావు, చెరుకూరి రాఘవయ్య, కుర్రి వాసుదేవరావు, పర్వతరెడ్డి పార్థసారిధి, చెరుకూరి భాస్కరరావు, తుమ్మలపెంట చిన్నా, గ్రామ టైరు బండ్ల యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా బేల్దారి మృతి



రాజేష్ మృతదేహం

మేదరమెట్ల, జూన్ 11 : మండలంలోని రాచపూడిలో బేల్దారి పనులు చేయడానికి వచ్చిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. సోమవారం రాచపూడిలో బేల్దారి పనులు చేయడానికి నాగులుప్పలపాడు మండలం టి. అగ్రహారం నుంచి వచ్చిన పికా రాజేష్ (37) బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. భార్య, బంధువులు వెతకగా చింతపోతు సమీపంలో గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అనుమానాస్పదంగా మృతి చెందినట్లుగా కేసు నమోదు చేశారు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించిచారు. కొరిశపాడు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

నేటి నుంచి పర్యావరణ చైతన్య కార్యక్రమాలు

ఒంగోలు(విద్య), జూన్ 11: ఏపీఎస్‌జీసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో బుధవారం నుంచి పర్యావరణ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఈవో సుభద్ర, ఎస్‌జీసీ కో ఆర్డినేటర్ సజీవరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి ఈనెల 19వతేదీ వరకు జరిగే రోజువారి కార్యక్రమాలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం జిల్లా సమన్వయకర్తలను నియమించినట్లు వారు పేర్కొన్నారు.

వెబ్‌సైట్‌లో టీచర్ల సీనియారిటీ జాబితాలు

ఒంగోలు(విద్య), జూన్ 11: జిల్లాలోని స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్ల సీనియారిటీ జాబితాలను డీఈవో ప్రకాశం వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈవో సుభద్ర మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితాలను పరిశీలించుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 15వతేదీ సాయంత్రం ఐదుగంటల లోపు తెలియజేయాలని కోరారు. అభ్యంతరాలను ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, ఉప విద్యాధికారుల ద్వారా డీఈవోకు అర్జీరూపంలో అందజేయాలని సూచించారు.

ప్రజాప్రతినిధులకు ఈ-పోస్టు ద్వారా అభినందనలు

● పోస్టల్‌శాఖ సరికొత్త పథకం

ఒంగోలు (కార్పొరేషన్), జూన్ 11 : సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన ఎమ్మెల్యేలకు ఈ-పోస్టు ద్వారా అభినందనలు తెలిపే అవకాశాన్ని తపాలాశాఖ కల్పించిందని పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ మహ్మద్‌జాఫర్‌సాధిక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ-పోస్టు ద్వారా విజయం సాధించిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలకు హృదయపూర్వక అభినందనలు, అదేవిధంగా వారి పదవీ బాధ్యతల స్వీకరణ శుభాకాంక్షలను రూ.10 రుసుం చెల్లించి దగ్గరలో ఉన్న పోస్టాఫీసులో ఈ-పోస్టు ద్వారా అభినందనలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు చంద్రన్న పట్టాభిషేకం

- జిల్లా నుంచి తరలివెళ్తున్న తెలుగు తమ్ముళ్లు
- 1,200 మందికి ప్రత్యేక పాసులు, 32 బస్సులు ఏర్పాటు
- పండుగ వాతావరణంలో కార్యక్రమం
- ఊరువాడా ప్రత్యక్ష ప్రసారం, వీక్షణకు స్క్రీన్లు ఏర్పాటు
- ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ వెలుగులు
- విశాఖ వైపు వాహనాలు చీరాలవైపు మళ్లింపు
- అధికారుల పర్యవేక్షణలో ఏర్పాటు
- టీడీఎల్పీని సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

ఐదేళ్లు వైసీపీ అవినీతి, అరాచక పాలనకు అంతం పలకడమే కాక కూటమికి రాష్ట్రంలో, జిల్లాలో ప్రజలు భారీ విజయాన్ని ఇచ్చారు. ఊహించిన దానికన్నా ప్రజాదరణ అనుహ్యంగా ఉండటంతో ఉబ్బితబ్బిబ్బవుతున్న టీడీపీ శ్రేణులు అంతే ఉత్సాహాన్ని చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమంపై చూపుతున్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి భారీగా తెలుగు తమ్ముళ్లు తరలివెళ్తున్నారు. జిల్లా నుంచి గెలుపొందిన ఎమ్మెల్యేలు మంగళవారం విజయవాడలో జరిగిన కూటమి శాసనసభాపక్ష సమావేశానికి హాజరయ్యారు. ఇక ఇతర ముఖ్యనేతలతో పాటు వేలాది మంది ద్వితీయ, తృతీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరికి వారుగా బుధవారం ఉదయం బయలుదేరుతున్నారు. జిల్లాలో ఎటుచూసినా పండగ వాతావరణం కనిపిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలను లైట్లతో అలంకరించడంతో కాంతులీనుతున్నాయి.



విజయవాడలో జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో మాట్లాడుతున్న బాబు

ఒంగోలు, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు బుధవారం పదవీ స్వీకారం చేయనున్నారు. కృష్ణా జిల్లా కేసరిపల్లి అందుకు వేదికైంది. ప్రధాని మోదీతోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానుండగా ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకార కార్యక్రమం ప్రభుత్వపరంగా నిర్వహించేది కావడంతో జిల్లా నుంచి కొందరికి ప్రత్యేక పాసులు, బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో నియోజకవర్గానికి 20 వీవీఐపీ, మరో 130 వీఐపీ వెరసి 150 వంతున 1,200 పాసులను కలెక్టరేట్ నుంచి ఇచ్చారు. టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీల సూచనలకు అనుగుణంగా ఈ కేటాయింపు జరిగింది. అలాగే ఒక్కొక్క నియోజకవర్గానికి 20 కారు పాసులు ఇవ్వడంతోపాటు పాసులు ఉన్న నాయకులు వెళ్లేందుకు వీలుగా ఒక్కొక్క నియోజకవర్గానికి నాలుగు వంతున 32 బస్సులు సమకూర్చుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన పాసులు ఉన్న వారిని మాత్రమే అక్కడ సభాప్రాంగణంలోకి అనుమతిస్తారని సమాచారం. అయినప్పటికి వేలాదిమంది అభిమానులు, ఇతర కార్యకర్తలు తమకు అవకాశం ఉన్నదారిలో వెళ్తున్నారు.

జిల్లాలో పండగ వాతావరణం

ఇక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ భావిస్తున్న నేపథ్యంలో సాధారణ ప్రజానీకం కూడా చంద్రబాబు ప్రమాణస్వీకార సభను ప్రత్యక్షంగా చూసేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం గ్రామ సచివాలయాల వద్ద, మండలకేంద్రాల్లోని తహసీల్దార్ ఎంపీడీఓ కార్యాలయాలు, పట్టణాల్లో వార్డు సచివాలయాలు, కార్పొరేషన్ కార్యాలయాల వద్ద ఇందుకోసం ప్రత్యేకంగా భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ఆప్టిక్ ఫైబర్ కేబుల్ సౌకర్యం కల్పిస్తున్నారు. అలాగే ప్రధానమైన జిల్లా, మండల కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలకరించారు.

చీరాలవైపు వాహనాల మళ్లింపు

మరోవైపు చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా ప్రజలు, పెద్దఎత్తున వాహనాలు రానుండటంతో పలురూట్లలో ట్రాఫిక్ మళ్లిస్తున్నారు. చెన్నై వైపు నుంచి విశాఖ మార్గంలో వెళ్లే వాహనాలను ఒంగోలు నగరపరిధిలోని త్రోవగుంట వద్ద నుంచి చీరాల వైపు మళ్లిస్తున్నారు. అందుకు స్థానిక పోలీస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగా ప్రమాణస్వీకారం అనంతరం చంద్రబాబు పెట్టే తొలి సంతకాలపై ఆసక్తిగా విభిన్న వర్గాలు చూస్తున్నాయి. ప్రత్యేకించి మెగాడీఎస్సీపై తొలి సంతకం అని ఆయన ప్రకటిచడంతో నిరుద్యోగులు ఆశతో ఎదురుచూస్తున్నారు. అలాగే లాండ్ టైటలింగ్ యాక్టు రద్దు, పింఛన్ మొత్తం రూ.4వేలకు పెంపుపై సంతకాలు చేయనున్నారన్న చర్చ సాగుతోంది.

మారుతున్న అధికారుల స్వరం



డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి బొకే అందజేస్తున్న సీఐ షమీముల్లా

దర్శి, జూన్ 11: టీడీపీ కూటమి అధికారంలోకి రావటంతో అధికారులు స్వరం మార్చారు. టీడీపీ నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు యత్నాలు సాగిస్తున్నారు. కీలక నాయకులకు ముఖ్యులైన వారి వివరాలు కనుక్కొని వారిద్వారా కొంతమంది ఫోన్లు చేయిస్తున్నారు. నిన్న మొన్నటివరకు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించిన పలువురు అధికారులు తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవన్న భయంతో నేరుగా కలిసి ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కౌంటింగ్ రోజువరకు ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులు మెత్తబడి చల్లగా టీడీపీ నాయకుల వద్దకు చేరుకుంటున్నారు.

దర్శి సీఐ షేక్ షమీముల్లా రెండురోజుల క్రితం దర్శి నియోజకవర్గ టీడీపీ నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త డాక్టర్ లలిత్‌సాగర్‌ను కలిసి బొకే అందజేశారు. మరికొందరు అధికారులు కూడా కలిసినట్లు సమాచారం. ఎన్నికల సందర్భంగా వైసీపీ దాడులు చేస్తున్నారని టీడీపీ క్యాడర్ ఆక్రోశించినప్పటికీ పోలీసులు పట్టించుకోలేదు. గాయాలపాలైన బాధితులపైనే కేసులు పెట్టారు. ఇదేమిటని టీడీపీ నాయకులు అడిగితే మేము ఇంతకంటే ఏమిచేయలేమని ఇక్కడ కాకపోతే మరోకచోటికి వెళ్తామని కొంతమంది పోలీసు అధికారులు సమాధానం చెప్పిన విషయం తెలిసిందే. అడ్డగోలుగా వ్యవహరించిన పోలీసు అధికారులపై అమీతుమీ తేల్చుకోవాలని, ప్రభుత్వం ఏర్పాటుకాగానే ఫిర్యాదు చేయాలని టీడీపీ నాయకులు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు ఏకపక్షంగా వ్యవహరించిన పోలీసులు భవిష్యత్తులో జరిగే పరిణామాలను గుర్తించి ఏదోరకంగా మంచి చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. టీడీపీ నాయకులు మాత్రం ఎన్నికల సందర్భంగా వారు వ్యవహరించిన తీరను గుర్తుచేసుకొని వైసీపీకి తొత్తులుగా వ్యవహరించిన అధికారులను ఉపేక్షించేది లేదని కఠినంగా ఉన్నారు. అదేవిధంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల పరిషత్ శాఖల్లో కూడా కొంతమంది ఉద్యోగులు వైసీపీకి తొత్తులుగా వ్యవహరించారు. ఎన్నికల సమయంలో పోలీసులు సూచించిన మేరకు ఫిర్యాదులు చేశారు. ఆ అధికారుల ఫిర్యాదుల మేరకు పోలీసులు అక్రమ కేసులు బనాయించారు. ఇప్పుడు ఆ అధికారులు తమకు ఇబ్బందులు తప్పవని భయపడుతున్నారు. కొంతమంది అధికారులు ఉద్యోగులను బెదిరించి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వైసీపీకి అనుకూలంగా వేయించారు. జిల్లా పరిషత్ తమ చేతుల్లో ఉందని పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వైసీపీకి వేయకపోతే మీసంగతి చూస్తామని పలువురు ఉద్యోగులను బెదిరించటంతో భవిష్యత్తులో ఇబ్బందలు ఉడాల్సివస్తుందనే భయంతో కొందరు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వైసీపీకి వేశారు. ఉద్యోగులను బెదిరించి పోస్టల్ బ్యాలెట్లు ఎవరెవరు వేయించారనే విషయాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. దీంతో ఆ శాఖలకు చెందిన కొందరు ఉద్యోగులు టీడీపీ నాయకులను కలిసి ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సందర్భంగా ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులను టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని చెబుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యోగుల ప్రక్షాళన తప్పదని టీడీపీ కూటమి నాయకులు స్పష్టం చేస్తున్నారు.

సొసైటీల పాలకవర్గాలు రద్దు

అధికార పీఐసీల కోసం ప్రతిపాదనలు

ఒంగోలు(విద్య), జూన్ 11: జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (సొసైటీ) పాలక వర్గాలు రద్దయ్యాయి. ఈ సొసైటీలన్నింటికి అధికారి పర్సన్ ఇన్‌ఛార్జీ (పీఐసీ) కమిటీలను నియమించనున్నారు. ఈ మేరకు జిల్లా సహకారాధికారి నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయి. రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి తెలుగుదేశం పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. నామినేటెడ్ పోస్టుల్లో గత ప్రభుత్వం నియమించిన వారి నుంచి రాజీనామా లేఖలను తీసుకొని వెంటనే ఆమోదించాలని ఆ ఉత్వర్వుల్లో ఆదేశించారు. ఈ నేపథ్యంలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ సోమవారం తన పదవికి రాజీనామా చేయగా ఆయన స్థానంలో కలెక్టర్‌ను అధికార పర్సన్‌గా ప్రభుత్వం నియమించింది. డీసీఎంఎస్‌కు ఇప్పటికే అధికార పీఐసీగా జేసీ గోపాలకృష్ణ వ్యవహరిస్తున్నారు. సూపర్‌బజారు పాలకవర్గం గడువు ఈనెల 29తో ముగియనుండటంతో అధికార పీఐసీని నియమించమని ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో 93 సొసైటీలు ఉండగా వాటిల్లో ప్రస్తుతం తొమ్మిది సొసైటీలకు అధికార పీఐసీలు ఇన్‌చార్జీలుగా ఉండగా మిగిలిన 84 సొసైటీలకు అధికార పీఐసీలను నియమించేందుకు అధికారులు ప్రతిపాదనలు పంపారు.

అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేయాలి

అద్దంకిటౌన్, మే 11 : స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ సుందర్‌రావు అక్రమ సస్పెండ్ దారణమని, వెంటనే దానిని రద్దు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అద్దంకి డిపో ఆవరణంలో సుందర్‌రావు అక్రమ సస్పెండ్‌పై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సుందరరావు యూనియన్ నాయకులతో కలిసి ఆర్టీసీలో ఉన్న సమస్యలపై చర్చించారని, దానిని ఆధారంగా మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్‌కు సంబంధం లేకపోయినా ఆర్టీసీ సమస్యలపై చర్చించారని, దీనిలో భాగంగా ఎటువంటి విచారణ లేకుండా కక్షపూరితంగా సుందరయ్యను సస్పెండ్ చేశారన్నారు. ఈ చర్యలను ఎస్‌డబ్ల్యూఎఫ్ బాపట్ల జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. అక్రమ సస్పెన్షను రద్దు చేసి బేషరుతుగా డ్యూటీలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి డీఏ సుబ్బారావు, కార్మికులు షేక్ శంషావలి, కామేశ్వరరావు, ఏసీహెచ్ అంజయ్య, వైఆర్ కుమార్, బీసీ శేఖర్ పాల్గొన్నారు.

మోటార్‌సైక్లిస్టుకు గాయాలు

మద్దిపాడు, జూన్ 11: మోటార్‌సైకిల్ అదుపుతప్పి యువకునికి గాయాలైన సంఘటన మంగళవారం గుండ్లాపల్లి పరిశ్రమల కేంద్రం వద్ద జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. ఒంగోలు నుంచి మేదరమెట్ల వైపు మోటార్‌సైకిల్‌పై వెళ్తా కారును అధిగమించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఒంగోలుకు చెందిన పి.రామిరెడ్డి తీవ్ర గాయాలయ్యాయి.

దింపుడుకల్లం ఆశలు!

- కేడర్‌ను కాపాడుకునే ప్రయత్నంలో వైసీపీ
- ఒంగోలు మేయర్, కార్పొరేటర్లతో బాలినేని భేటీ
- తొందరపడకండి.. రెండు రోజుల్లో ఒంగోలు వస్తా
- ఇతర మున్సిపాలిటీల్లోనూ ఇదే తంతు

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

కీలకమైన కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో పదవుల్లో ఉన్న వైసీపీ శ్రేణులను కాపాడుకునేందుకు ఆ పార్టీ నేతలు విశ్వప్రయత్నాలు ప్రారంభించారు. పోలోమని అధికార టీడీపీలో చేరేందుకు చైర్మన్లు, కార్పొరేటర్లు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేతలు కొందరు దింపుడు కల్లం ఆశలతో ప్రయత్నాలు చేస్తుండటం విశేషం. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు మార్కాపురం, కందుకూరు, చీరాల మున్సిపాలిటీలు అద్దంకి, చీమకుర్తి, దర్శి కనిగిరి, గిద్దలూరు నగరపంచాయతీల్లో పాలక మండళ్లు ఉన్నాయి. ఇందులో దర్శి మినహా అన్నీ వైసీపీ చేతిలో ఉన్నాయి. అన్నీ నగరాలు పట్టణాల్లో ప్రజలు టీడీపీ కూటమికి పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికలో అన్నిచోట్లా టీడీపీ అభ్యర్థులకే భారీ ఆధిక్యతలు లభించాయి. ఆ విషయాన్ని ముందుగా పసిగట్టిన కొందరు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు పోలింగ్‌కు ముందే టీడీపీలోకి చేరిపోయారు. ఫలితాల అనంతరం వైసీపీ మట్టికరవడంతో పార్టీ ఫిరాయించేందుకు మిగిలిన వారు సిద్ధమయ్యారు. జిల్లాలో దర్శి మినహా ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు అన్నీ మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు ఉన్న ప్రాంతాల్లో ఎమ్మెల్యేలుగా టీడీపీ నాయకులే గెలుపొందారు. దీంతో తాజాగా ఎక్కడికక్కడ వైసీపీ చైర్మన్లు, కార్పొరేటర్లు ఎక్కువమంది టీడీపీ వైపు దృష్టిసారించారు. అందులో ప్రధానంగా ప్రతిష్టాత్మకమైన ఒంగోలు కార్పొరేషన్‌లోని వైసీపీ శ్రేణుల్లో కదలికలు రావటం విశేషం. దీంతో ఓటమి బాధలో ఉన్న వైసీపీ అభ్యర్థుల్లో కొందరు పార్టీ మారే ఉద్దేశంలో ఉన్నవారిని కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించారు. కొందరు ఓటమి చెందిన వైసీపీ అభ్యర్థులు అయితే అడ్రస్ లేరు. మరికొందరు వేచి చూసే ధోరణిలో సైలెంట్‌గా ఉన్నారు. ఒకరు ఆరా మాత్రమే జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారు.

మేయర్, కార్పొరేటర్లతో బాలినేని భేటీ

ఒంగోలు మేయర్ సుజాత వైసీపీలో అత్యధిక మంది కార్పొరేటర్లు సమావేశమై తాజా పరిస్థితిపై చర్చించుకోవటం, ఎమ్మెల్యే జనార్దన్‌ను కలిసేందుకు మేయర్ సమాచారం పంపటం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో బాలినేని మేయర్, కార్పొరేటర్లతో సమావేశమయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీలో మేయర్‌తో 38 మంది కార్పొరేటర్లు ఉండగా సుమారు 27మంది భేటీకి హాజరైనట్లు తెలిసింది. అందరికన్నా ముందే హైదరాబాద్ చేరిన మేయర్ బాలినేనితో ప్రత్యేకంగా భేటీ అయి మాట్లాడినట్లు కూడా సమాచారం. తిరిగి మంగళవారం మధ్యాహ్నం బాలినేని అందరితో సమావేశమైనప్పుడు చాలాసేపు నిశబ్ధ వాతావరణం నెలకొన్నట్లు తెలిసింది. కొందరు టీడీపీలో చేరేందుకు సిద్ధమైన విషయాన్ని బాలినేని ప్రస్తావిస్తూ తొందరెందుకు వేచిచూడండి అన్నట్లు సమాచారం. రెండు, మూడు రోజుల్లో ఒంగోలు వస్తా అక్కడే మాట్లాడుకుందామని చెప్పినట్లు సమాచారం. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే గడువు ప్రభుత్వం తగ్గిస్తుందా.. లేదా అనేది చూద్దాం. ప్రభుత్వం పోకడ ఎలా ఉందో గమనిద్దాం అని బాలినేని అన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టిపెట్టిన ఎమ్మెల్యే దామచర్ల కార్పొరేటర్లను పార్టీలో చేర్చుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే పలువురు గోడ దూకేందుకు సిద్ధంగానే ఉన్నట్లుగా సమాచారం.

ఏపీ ఈఏపీలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు(విద్య), జూన్ 11 : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఈఏపీ సెట్ (ఎంసెట్ 24) ఫలితాల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులతో విజయదుందుభి మోగించారు. రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు నుంచి 200 ర్యాంకు వరకు అత్యధికంగా సాధించి తమ సత్తాచాటారు. ఇంటర్మీడియెట్ ఎంపీసీ విభాగానికి సంబంధించి ఇంజనీరింగ్ ఫార్మసీ కోర్సుల్లో జిల్లాలోని పుల్లలచెరువు మండలం అక్కపాలెం విద్యార్థి కొమిరిశెట్టి ప్రభాస్ రాష్ట్రస్థాయిలో 10వ ర్యాంకు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. ఒంగోలు భాగ్యనగర్‌కు చెందిన షేక్ సూరజ్ 15వ ర్యాంకు, కనిగిరి కొత్తపేటకు చెందిన వీఎస్ఎస్ఆర్‌కే తేజస్‌రెడ్డి 26వ ర్యాంకు, కొనకనమిట్ల మండలం ఇరసలగుండం విద్యార్థి డి.శ్రీనివాసరెడ్డి 59వ ర్యాంకు, పర్చూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎస్.చంద్రతేజ 64వ ర్యాంకు, దొనకొండకు చెందిన షేక్ సుహానా జాస్మిన్ 132వ ర్యాంకు, చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం ఇలపావులూరుకు చెందిన ఎస్.వెంకట అస్మిత 134వ ర్యాంకు, కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన వి.వెంకట ఆకాష్‌రెడ్డి 146వ ర్యాంకు, త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామానికి చెందిన తంగిరాల మధుప్రియ 155వ ర్యాంకు, పొదిలికి చెందిన జీవీఎస్ఎస్ ఆర్య చరణ్ 229వ ర్యాంకు సాధించారు.

బైపీసీ విభాగంలో..

బైపీసీ విభాగంలో అగ్రికల్చర్, ఫార్మసీ బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు కొండపి మండలం పెరిదేపికి చెందిన ముప్పరాజు వెంకటప్రదీప్ చంద్ర 38వ ర్యాంకు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచారు. కంభం మండలం కందులాపురం గ్రామానికి చెందిన కె.ప్రీతి 72వ ర్యాంకు, దర్శి తిమ్మాయపాలెంకు చెందిన పి.లక్ష్మీప్రసన్న 73వ ర్యాంకు, మేదరమెట్లకు చెందిన బి.సాయిఆకాష్ 75వర్యాంకు, తాళ్లూరు మండలం కొర్రపాటివారిపాలేనికి చెందిన గొల్లపూడి దివ్యశ్రీ 123వ ర్యాంకు, కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన సి.హెచ్. సాయి సమజ్ఞ 186వ ర్యాంకు, ఒంగోలు గద్దలగుంటకు చెందిన ఏ.ఆకాంక్ష 192వ ర్యాంకు, దర్శి మండలం పాపిరెడ్డిపాలెంకు చెందిన ఎం.అనూహ్యరెడ్డి 193వ ర్యాంకు, ఒంగోలుకు చెందిన వి.గౌతమ్ 210 ర్యాంకు, ఒంగోలు మారుతీనగర్‌కు చెందిన ఆర్.జయకిషోర్ 241వ ర్యాంకు సాధించి తమ సత్తాచాటారు. ఉత్తమ ర్యాంకులు సాధించి వీరు జిల్లాప్రతిష్టను ఇనుమడింపజేశారు.

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

బుధవారం 12-6-2024

Nellore | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

చెత్త పన్నుకు 'చెక్'

నెల్లూరు(సిటీ) : తమది సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటూ పాలన సాగించిన జగన్ సర్కారు ప్రజల నుంచి అందినకాడికి దోచుకోవడమే ధ్యేయంగా పెట్టుకుంది. చెత్త మీద కూడా పన్ను విధిస్తూ దేశవ్యాప్తంగా విమర్శలను మూటకట్టుకున్న వైసీపీ ప్రభుత్వ నిర్ణయానికి తాజాగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సర్కారు చెక్ పెట్టింది. చెత్త పన్ను పేరిట ఎలాంటి నగదు వసూలు చేయొద్దని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మౌఖికంగా ఆదేశాలు అందాయి. దీనిపై పట్టణ వాసుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



విద్యుద్దీప వెలుగుల్లో కలెక్టరేట్ భవనం

ప్రజా ప్రభుత్వం కొలువుదీరుతున్న వేళ!

నెల్లూరు (ఆంధ్రజ్యోతి/హరనాథపురం), జూన్ 11 : అన్ని వర్గాల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రోజు రానేవచ్చింది. కొన్ని గంటల్లో.. కాదు కాదు.. కొన్ని నిమిషాల్లో ప్రజా ప్రభుత్వం కొలువుదీరనుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బుధవారం ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గన్నవరం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్కులో ఈయనతోపాటు మంత్రులు కూడా ప్రమాణం చేయనున్నారు. ఈ బృహత్తర ఘట్టాన్ని కనులారా వీక్షించేందుకు కూటమి శ్రేణులు, అభిమానులు భారీగా విజయవాడకు బయలుదేరి వెళ్లారు. అక్కడకు వెళ్లలేని వారి కోసం జిల్లావ్యాప్తంగా భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసి లైవ్ ప్రదర్శన చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ వికాస్ మర్మత్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ బుధవారం ఉదయం 11.27 గంటలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు జిల్లావ్యాప్తంగా 12 ప్రదేశాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అలాగే, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలను గన్నవరం తీసుకెళ్లేందుకు 32 బస్సులను ఏర్పాటు చేశారన్నారు. ఈ బస్సులు బుధవారం ఉదయానికల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటాయని తెలిపారు. అలాగే, ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేసినట్లు చెప్పారు. కాగా, కలెక్టరేట్‌తోపాటు నగరపాలక సంస్థ, డీసీఓ తదితర ప్రభుత్వ కార్యాలయాలు విద్యుద్దీపాలతో దగదగలాడుతున్నాయి.




నెల్లూరు : ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు



విజయవాడకు బయలుదేరుతున్న అభిమానులు

● తరలిన తమ్ముళ్లు

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారోత్సవానికి జిల్లా నుంచి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. అన్ని నియోజకవర్గాల నుంచి బస్సులు, కార్లలో మంగళవారం రాత్రి బయల్దేరారు. ఇప్పటికే కొత్తగా ఎన్నికలైన ఎమ్మెల్యేలంతా విజయవాడలో ఉన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి రెండు బస్సులు మంగళవారం రాత్రి 10 గంటలకు మంగళగిరి బయలుదేరి వెళ్లాయి.





కావలి

కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ శోభ



విద్యుత్ వెలుగుల్లో కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం

కందుకూరు, జూన్ 11: రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నేతృత్వంలో నూతన ప్రభుత్వం కొలువుదీరుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని కందుకూరులో ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం పట్టాభిషేకంకు రాజధానిలో ఏర్పాట్లు జరుగుతుండగా ఇక్కడ మంగళవారం రాత్రి ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపకాంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. కందుకూరులోని సబ్ కలెక్టరు కార్యాలయం, సబ్ కలెక్టరు బంగ్లా, మండల రెవెన్యూ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాల వెలుగులతో ప్రజలను ఆకర్షించాయి.

అల్లూరు : నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న శుభసందర్భంగా మండలంలోని అన్ని కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణతో కాంతులీనాయి. దీంతో కార్యాలయాలకు నూతన శోభ సంతరించుకుంది. ఎన్నడూ లేని విధంగా కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేయడంతో స్థానిక ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలుసుకొని హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయంటూ మాట్లాడుకుంటున్నారు.



అల్లూరు సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి విద్యుత్ దీపాలంకరణ



వరికుంటపాడు వెలుగు, ఉపాధి హామీ కార్యాలయాలు

వరికుంటపాడు : ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పలు ప్రభుత్వ కార్యాలయాలు రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలతో నూతన శోభను సంతరించుకున్నాయి. ఎంపీడీవో వెంకటకృష్ణకుమారి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంతో పాటు వెలుగు, ఉపాధిహామి పథకం కార్యాలయాలు సైతం ముస్తాబయ్యాయి.

మోడల్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

లింగసముద్రం, జూన్ 11 : మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో అన్ని తరగతులలో సీట్లు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ మహమ్మద్ హఫ్తార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంగ్లీషు మీడియంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అడ్మిషన్స్ జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి తరగతిలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పూర్తి వివరాలకు 7017286715ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రేపు ఫిర్యాదుల స్వీకరణ

వలేటివారిపాలెం, జూన్ 11 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 13వ తేది గురువారం ఉదయం 9-30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తహసీల్దారు నాగేమల్లేశ్వరావు, ఎంపీడీవో రఫీక్‌అహ్మద్ మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలస్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మొక్కలు నాటిన పూర్వ విద్యార్థులు



మొక్క నాటుతున్న పూర్వవిద్యార్థులు

కావలి, జూన్ 11: కావలి పట్టణం విశ్వోదయ బాలురఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పాఠశాలలో 1971 నుంచి 1981 వరకు చదివిన పూర్వవిద్యార్థులు మొక్కలు నాటారు. పూర్వ విద్యార్థి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పల్లెబోయిన మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వవిద్యార్థులను అభినందించారు. పాఠశాలను వదిలి 43 సంవత్సరాలైనా ఇంకా అనుబంధాన్ని కొనసాగించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రోసిరెడ్డి, సాయి, రియాజ్, మాలకొండల రావు, శివకుమార్‌రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నేటి నుంచి సప్తమి వార్షికోత్సవాలు

అల్లూరు, జూన్ 11 : స్థానిక అభయాంజనేయస్వామి పుష్కరిణి క్షేత్రంలో బుధ, గురువారాలు నిర్వహించే సప్తమి వార్షికోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం క్షేత్రం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికి పుష్కరిణి క్షేత్రాన్ని నిర్మించి ఏడేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఉదయం 8.30 గంటలకు హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం స్వామివారికి అభిషేకాలు, సేవా కార్యక్రమాలు, హోమాలు, కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. భక్తులు విశేషంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల కమలాకర్, కారుమంచి కార్తీక్ శర్మ, నారాయణ స్వామి, పొన్నపూడి శ్రీనివాసులు, శివ, కళ్యాణ్, పోలయ్య, చక్రాతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన 22 మంది పిల్లల గుర్తింపు

కొండాపురం, జూన్ 11: మండలంలో మేనెల 1 నుంచి ఈనెల 9వ తేదీ వరకు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఐఈఆర్‌పీలు నిర్వహించిన సర్వేలో ప్రత్యేక అవసరాలు కలిగిన 18 ఏళ్ల లోపు 22 మంది పిల్లలను గుర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారులు కే.రవికుమార్, ఆనందరావులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బడిఈడు పిల్లలను గుర్తించి వారిని బడులలో చేర్పించడమే లక్ష్యంగా ఈ సర్వే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు, ఆశా కార్యకర్తల సహకారంతో ఐఈఆర్‌పీలు డేగ హరిబాబు, బ్రహ్మయ్య ఈ సర్వే నిర్వహించారని పేర్కొన్నారు. వీరందరికీ శారీరక అంగవైకల్యాలను బట్టి ప్రత్యేక అవసరాల పరికరాలను ఏర్పాటు చేసి బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సంబరాలను జయప్రదం చేయండి

ఉదయగిరి రూరల్, జూన్ 11: రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించే సంబరాలను జయప్రదం చేయాలని మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రమాణస్వీకార మహోత్సవాన్ని తిలకించేందుకు బస్టాండ్ సెంటర్‌లో ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేయడంతో జరుగుతుందన్నారు. మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సీఎం ప్రమాణస్వీకారం వీక్షణకు ఎల్‌ఈడీ స్క్రీన్‌ల ఏర్పాటు

కందుకూరు, జూన్ 11: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసే మధురఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు కందుకూరు నియోజకవర్గంలో రెండు భారీ ఎల్‌ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్‌హాలులో ఒక స్క్రీన్, గుడ్లూరులోని గొల్ల కాంతయ్య కళ్యాణమండపంలో మరో స్క్రీన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

రెండు గడ్డివాముల దగ్ధం

కొండాపురం, జూన్ 11: మండలంలోని గానుగపెంటలో మంగళవారం రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన జడ లక్ష్మయ్య, తాటిపరి రసూల్‌కు చెందిన గడ్డివాములు పక్కపక్కనే ఉన్నాయి. బాధితుల కథనం మేరకు.. ప్రమాదవశాత్తు గడ్డివాములకు నిప్పంటు కుంది. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక శాఖ అధికారులకు తెలియపరచినా సకాలంలో స్పందించకపోవడంతో రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఒక్కొక్కరికి రూ.60 వేల నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

• కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి



ప్రజలతో మాట్లాడుతున్న కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి

లింగసముద్రం, జూన్ 11 : ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ జీ విద్యాధరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు సబ్ కలెక్టర్ విద్యాధరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడంతో పాటు శాఖల వారీగా అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా లింగసముద్రం గ్రామానికి చెందిన టీడీపీ నేతలు అడపా రంగయ్య, మాజీ ఎంపీపీ పీ.బాలకోటయ్యలు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, గతంలో కొందరు అధికారులు లింగసముద్రంలో సర్వే నంబరు 79ని నిషేధిత భూముల జాబితాలో చేర్చారని, దీని వలన స్థలాలు, ఇళ్లు విక్రయించాలన్నా, కొనాలన్నా వీలు కావడం లేదని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆక్రమణకు గురైన బంగారమ్మ గుడి స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆమె తహసీల్దారు జి.శ్రీచరణ్‌ను ఆదేశించారు. లింగసముద్రంలో లోవోల్టేజీ సమస్య పరిష్కరించేందుకు 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని మండల విద్యుత్ ఏఈ షేక్ ఫిరోజ్ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి మాధవరావు సూచనతో ఓ స్థలాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఓ మహిళకు సంబంధించిన పిండిమిల్లును పరిశీలించారు. అంబేద్కర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యుశేషబాబు, డీటీ టి.ప్రసాద్, ఎంఈవో-1 కె.రవికుమార్, ఎంఈవో-2, శివకుమార్, ఏఈ టీ.సాగర్ ఇంకా పలువురు అధికారులు పాల్గొన్నారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవాల ర్యాలీ



ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది



కలిగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

ఆత్మకూరు, జూన్ 11: పట్టణంలోని యూపీహెచ్‌సీలో మంగళవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సదస్సు, ర్యాలీ నిర్వహించారు. మలేరియా వ్యాప్తిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్యాధికారులు, సిబ్బంది సోమశిల రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ అస్మా మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గున్యా, తదితర రోగాలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతి ఒక్కరూ మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటే అంటువ్యాధులు దరిచేరవని వివరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో సిద్దం సుధాకర్, ఎంపీహెచ్‌ఎస్ పార్వతి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కలిగిరి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం మలేరియా వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ బిజ్జం గీతారెడ్డి మాట్లాడుతూ మలేరియాపై అవగాహన పెంచుకోవాలన్నారు. మలేరియా జ్వరానికి పూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక పీహెచ్‌సీ పరిధిలో ప్రతి శుక్రవారం ప్రతి ఇంట్లో ఫ్రైడే తోపాటు డ్రైడే పాటించాలని పేర్కొన్నారు. చిన్నపాటి జ్వరం వచ్చినా అశ్రద్ధ చేయకుండా వైద్యసేవలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారామపురం : మండలంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో మంగళవారం 'ఆశా'డే సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో డయేరియా ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ముఖ్యంగా ఐదు సంవత్సరాల పిల్లల్లో వాంతులు విరేచనాలు నివారించు టకు ఆశా వర్కర్లు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్లు స్టాక్ పెట్టుకోవాలని, నిలువ నీటిలో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని తెలిపారు. అలాగే డాక్టర్ భవ్యశ్రీ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో మజీద్, ఎంపీహెచ్‌ఎస్ రియాజ్, ఎం పీఎస్ కిష్టమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉదయగిరిరూరల్ : సూచనలిస్తున్న బ్రిజిత



సీతారామపురంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

దుత్తలూరు(ఉదయగిరి రూరల్) : వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కావలి డివిజన్ ప్రోగ్రామ్ అధికారిణి బ్రిజిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పుల సంఖ్య పెంచేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ ను అర్హులైన ప్రతిఒక్కరికి వేయాలన్నారు. అనంతరం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో సీహెచ్‌వో ఓంకారయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి నౌషాద్‌బాబు, హెచ్‌వీ బీబీజాన్, ఆరోగ్య పర్యవేక్షకులు ఖాజామొహిద్దీన్, అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

క్షయ వ్యాధి రాకుండా టీకాలు వేసుకోవాలి

బిట్రగుంట, జూన్ 11: క్షయవ్యాధి రాకుండా అడల్ట్ బీసీజీ టీకా 18 ఏళ్ల పైబడి టీబీ, షుగర్ వ్యాధి గ్రస్థులు, పొగాకు అలవాటు ఉన్న 60 ఏళ్ల పైబడిన వారు వేసుకోవచ్చని జిల్లా క్షయ, కుష్ఠ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లి అన్నారు. బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలో జరుగుతున్న బీసీజీ టీకాలకు సంబంధించిన రికార్డులు, ల్యాబ్‌ను పరిశీలించి వాటి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందించే వైద్యం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జీహారిక, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

ఉదయగిరి రూరల్, జూన్ 11: వైద్యఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకల్పన హెచ్చరించారు. మంగళవారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. గర్భిణుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో శివకుమారి, హెచ్‌ఈ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు చెన్నయ్య, అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పోలేరమ్మ తిరునాళ్ల



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ

బిట్రగుంట, జూన్ 11: బోగోలు మండలం కోవూరుపల్లిల్లో వెలసి ఉన్న గ్రామ దేవత పోలేరమ్మ తిరునాళ్ల కార్యక్రమంలో భాగంగా మూడ వ రోజు మంగళ వారం గ్రామ పొంగళ్ల భక్తిశ్రద్ధలతో జరిగాయి. మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ తిరునాళ్లకు వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారికి పొట్టేళ్లు, కోళ్లను కానుకగా అందచేశారు. అమ్మ వారి పూల అలంకరణ కనువిందు చేసింది.



పొంగళ్లను అమ్మవారి సన్నిధి మోసుకొచ్చిన భక్తులు

దార్ల భరత్‌చంద్రకు బీటీఏ అభినందన

కందుకూరు, జూన్ 11: జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో ఎస్సీ విభాగంలో జాతీయ స్థాయిలో 86వ ర్యాంకు సాధించిన కందుకూరుకు చెందిన దార్ల భరత్‌చంద్రను బీటీఏ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. స్థానిక బీటీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొని భరత్‌చంద్రను సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కళ్లగుంట మోహనరావు, భరత్‌చంద్ర తల్లిదండ్రులు దార్ల నరసింహం, సుధారాణి, బీటీఏ నాయకులు షేక్ అబ్దుల్లా, సంగా మహేంద్ర, ఎం. రమణయ్య, పర్రె వెంకటరావు, గడ్డం శివరామయ్య, కొప్పోలు శ్రీనివాసరావు, చొప్పర కొండలరావు, ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, కరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఈఏపీసెట్ ఫలితాలు విడుదల

• జిల్లాలో 85 శాతం ఉత్తీర్ణత

నెల్లూరు (విద్య), జూన్ 11 : ఏపీఈఏపీ సెట్ ఫలితాలను ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. ఇంజనీరింగ్, వ్యవసాయ కోర్సులకు సంబంధించి రాష్ట్రస్థాయిలో ఈఏపీసెట్‌లో మే 16, 17వ తేదీల్లో బైపీసీ స్ట్రీమ్‌కు, 18 నుంచి 23వ తేదీ వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 16వేలమందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. ఫలితాల్లో జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించడంతో పాటు మొత్తం మీద 85శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్ అండ్ ఫార్మసీ విభాగంలో దగదర్తి మండలం వెలుపోడు గ్రామానికి చెందిన కడప చైతన్య 54వ ర్యాంకు, నెల్లూరులోని మూలాపేటకు చెందిన బిరుదురాజు బద్రీనాథ్ వర్మ 88, కందుకూరుకు చెందిన దార్ల భరత్‌చంద్ర 242, కందుకూరు యర్రగుంటపాలెంకు చెందిన తూమాటి నవీన్‌చంద్ర చౌదరి 275, నెల్లూరులోని నవాబుపేటకు చెందిన అమృతలూరు వెంకట నిఖిత్‌బాబు 313, కావలికి చెందిన కొండూరు ప్రిస్కిల్లా సాత్విక 315, మాగుంటలేఅవుట్‌కు చెందిన కంచంరెడ్డి మహేంద్రరెడ్డి 319, కొండాయపాళెం రోడ్డులో నివాసం ఉండే రాయవరపు రాకేష్ 417, వెంకటాచలం మండలం పూడిపర్తికి చెందిన బొజిగి శ్రీనాథ్ 460, నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన వెంట్రాప్రగడ జితేంద్ర 492వ ర్యాంకు సొంతం చేసుకున్నారు. అలాగే అగ్రికల్చర్-ఫార్మసీ అండ్ బీఎస్సీ నర్సింగ్ విభాగంలో నగరంలోని దర్గామిట్ట సుజాతమ్మకాలనీకి చెందిన కోయగురు వెంకట సాత్విక్ 17వ ర్యాంకు, నూకనపల్లికి చెందిన సన్నపురెడ్డి సాయి గణేష్ 44, చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో నివాసం ఉండే బలంత్రపు పణి శ్రీశశాంక్ 70, కొండాయపాళెంకు చెందిన అట్ల చెంచుఈశ్వర్ ప్రసాద్ 77, వావిలేటుపాడుకు చెందిన మల్లెల లాస్యప్రియ 106, నగరంలోని యనమలవారివీధికి చెందిన యనమల బ్రాహ్మిణి 174, జడ్పీ కాలనీకి చెందిన కాసిరెడ్డి మోజ్షరెడ్డి 177, దామరమడుగుకు చెందిన షేక్ తాస్మియా 194, వింజమూరుకు చెందిన మర్తల జాహ్నవి 224, బాలాజీనగర్‌కు చెందిన మక్కం లక్ష్మీవైష్ణవి 263వ ర్యాంకు సాధించారు.

ప్రైవేటు పాఠశాలల తనిఖీ

ఉదయగిరి రూరల్, జూన్ 11: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రైవేటు పాఠశాలలను ఎంఈవో షేక్ మస్తాన్‌వలి బృందం మంగళవారం తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో మౌలిక వసతులు, బోధనా సిబ్బంది అర్హతలు, పాఠశాలల వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ ధ్రువపత్రాలు, రి కార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశా లల ను నిర్వహించడంతో పాటు సిలబస్ బోధించాలన్నారు. అనంతరం నిర్వాహ కులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌పై వైఎస్సార్ పేరు, బొమ్మలు తొలగింపు

కావలి, జూన్ 11: కావలి పట్టణం వైకుంఠపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవనంను ఎన్నికల కోడ్‌కు ఒక రోజు ముందు హడావుడిగా ప్రారంభించారు. అయితే ఆ భవనంపైన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం అని తెలుగు, ఇంగ్లీషులలో విడివిడిగా బోర్డు రాశారు. అలాగే ఆ భవనం గోడపైన ఒక పక్క వైఎస్సార్, జగన్ బొమ్మలను జంటగా వేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కావలి ఎమ్మెల్యేగా కూటమికి చెందిన కావ్య క్రిష్ణారెడ్డి గెలుపొందడంతో టీడీపీ అనుచరుల దృష్టి పట్టణ ఆరోగ్య కేంద్రంపై పడింది. దీంతో మంగళవారం పెయింటర్‌ను తీసుకువచ్చి ఆ పేర్లు బొమ్మలను తొలగించి పెయింటింగ్ వేశారు.





వైకుంఠపురం హెల్త్‌సెంటర్‌కు తొలగించిన వైఎస్సార్ పేరు, బొమ్మలకు వేస్తున్న రంగు

ఫారుఖ్‌అలీకి జేవీవీ ఘన నివాళి

ఉదయగిరి, జూన్ 11: జన విజ్ఞాన వేదిక నాయకులు, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి గాజుల ఫారుఖ్‌అలీ లేని లోటు తీరనిదని పలువురు వక్తలు మంగళవారం పేర్కొన్నారు. ఉదయగిరికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఫారుఖ్‌అలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ఉర్దూ ఉపాధ్యాయ వృత్తికి ఆయన వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు గూడూరు వెంకటేశ్వరరావు, తాజుద్దీన్, దస్తగిరిఅహ్మద్, శ్రీనివాసులరెడ్డి, కాకు వెంకటయ్య, ఫరుద్దీన్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



షాదీ మంజిల్‌లో మాట్లాడుతున్న వక్తలు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవం

లింగసముద్రం, జూన్ 11 : మండలంలోని తిమ్మారెడ్డిపాలెంలో మద్వి రాట్ వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ తిరునాళ్లను పురస్కరించుకొని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాల యాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. గ్రామంలో నేతి కడవను ఊరేగించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొ న్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి కోలాట ప్రద ర్శనలు ఏర్పాటు చేశారు.